# భువనైక సౌందర్యం

## భువనగిరి పర్యాటకం

### చరిత్ర - శాసనాలు

డా॥ ద్యావనపల్లి సత్యనారాయణ





TELANGANA RESOURCE CENTRE

DECCAN ACADEMY
Himayatnagar, Hyderabad-500029. Telangana, India.




Raigiri
163
17
Pragnapur Rd
Bhongir Town Rd
Bhongir Fort
Ramakrishnapuram
Anantharam
163
Hyderabad - Janagam Highway
Bhuvanagiri
gidipalli
Thukkapur
Google


Rajapet
Jangaon
Aler
Yadagirigutta
163
Bhuvanagiri
Ghatkesar
Secunderabad
163
Hyderabad
Dharmar
Shali
Gowraram
65

# భువనైక సౌందర్యం

## భువనగిరి పర్యాటకం

## చరిత్ర - శాసనాలు

డా॥ ద్యావనపల్లి సత్యనారాయణ

TELANGANA
RESOURCE CENTRE

**DECCAN ACADEMY, "Chandram"** 490, St.No. 11,
Himayatnagar, Hyderabad - 500 029.
Fax: 040-27635644 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com website : www.trchyd.com

# భువనైక సౌందర్యం
## భువనగిరి పర్యాటకం, చరిత్ర – శాసనాలు

# Bhuvanaika Soundaryam
## Bhuvanagiri Paryaatakam, Charitra - Shaasanaalu

*by* ***Dr. Dyavanapalli Satyanarayana***

*First Edition : 7th December, 2016*

*Copies : 1000*

*© Smt. Dyavanapalli Sumedha*

*Price :* Rs. 40/-

*Published by :*
***M. Vedakumar****, Chairman*
*Telangana Resource Centre, Hyderabad.*


*For Copies :*
**Telangana Resource Centre**
*"Chandram" 490, Street No. 11,*
*Himayatnagar, Hyderabad-500029.*
TELANGANA.
email: trchyd@gmail.com
*Mobile : 9030626288*
***website : www.trchyd.org***

Navodaya Book House ● Nava Telangana ● Nava Chetana ● Bhuvanagiri (Heritage Committee)

*Photos :* Dr. Dyavanapalli Satyanarayana

*Book & Cover Design : M. Vedakumar*

*Layout :* **Charita Impressions**, Azamabad Industrial Area, Hyderabad - 500 020.
*Printed at :*
DECCAN PRESS Azamabad, Hyderabad. Ph. +91-040-27678411
e-mail : deccan.press@yahoo.com



# విషయ సూచిక

ముందుమాట...... యం. వేదకుమార్, ఛైర్మెన్, TRC 5

**1. చరిత్ర**

'భువన'ం పైనే పెద్ద 'గిరి' 11
బృహత్ శిలా యుగపు ఆలయాలు 12
విష్ణుకుండుల కాలంలో... 14
చాళుక్యుల కాలంలో... 14
కాకతీయుల కాలంలో... 18
పద్మనాయకుల కాలంలో... 20
సుల్తానుల కాలంలో... 21
ఆధునిక యుగంలో... 22

**2. పర్యాటకం**

కోటగోడలు, ప్రాంగణాలు 27
మంటపం, వంటశాల, అశ్వశాలలు 31
సప్త గుండాలు 32
చెరువులు, కుంటలు 33
కోటగోడ అంచులు 35
రాణుల స్నానఘట్టాలు 36

ఏనుగుల బావి 37
రాజభవనం, ఫౌంటెయిన్ 38
నిర్మాణ వైచిత్ర్యం 39
అలంకరణలు 40
పరిసర కట్టడాలు 41
పర్యాటక అవకాశాలు 43
అభివృద్ధి ప్రణాళికలు 43

**3. శాసనాలు**
భువనగిరి శాసనాలు (1-9) 47
కొలనుపాక శాసనం 62

**4. అనుబంధాలు**
భోనగిరి కథ 69
సర్వాయి పాపన్న 71
భువనగిరి ఆంధ్ర మహాసభ 76
అద్భుత పర్యాటకంగా భువనగిరి ఖిల్లా 78
Bhongir's Batholith Marvel 79



# గిరిని కాపాడుకుందాం...
# కొండను తీర్చిదిద్దుకుందాం!

పొద్దున లేచిన దగ్గర్నుంచీ కొందరు ఒక కొండను చూస్తూనే ఉంటారు. మరి కొందరు ఆ మార్గంలో పోయేటప్పుడు ఆ కొండను చూస్తుంటారు. ఆ కొండ మాత్రం వారి మనస్సులను తొలిచేస్తుంటుంది. ఆ కొండ అక్కడ ఎందుకుంది? ఆ ఒక్కటే అలా ఎందుకు ఉంది? ఆ కొండను ఎక్కడి నుండి ఎక్కుతాం? కొండను వెతుక్కుంటూ మనమే అక్కడికొచ్చి ఉన్నమా? ఆ కొండ మీద ఏమన్నా ఉన్నదా? కొండ చుట్టుపక్కల ఏమున్నయి? కొండ ఉంటే లాభమేంటి? ఇలాంటి ప్రశ్నలు మాత్రం వారి మనస్సును వేధిస్తూనే ఉంటాయి. ఆ కొండనే భువనగిరి కొండ. ఆ ప్రశ్నలకు సమాధానంగా రూపుదిద్దుకున్నదే ఈ పుస్తకం. హైవే పై ఉన్న ఒక గొప్ప ల్యాండ్‌మార్క్‌ను చిన్న అక్షరాల్లో చూపించే ప్రయత్నం ఇది. బైపాస్ మార్గంలో వెళ్తుంటే ఈ కొండ ఒక ఏనుగు ఆకారంలో కనిపిస్తుంది. అలాంటి ఓ పెద్ద ఏనుగును ఓ చిన్ని అద్దంలో చూస్తే, వెంటనే వెళ్ళి దాన్ని నిజంగా చూడాలనిపిస్తుంది. ఈ ప్రయత్నం కూడా అలాంటిదే. ఇది చదివిన వెంటనే భువనగిరికి వెళ్ళాలని తప్పకుండా అనిపిస్తుంది.

మొదటినుంచి కూడా తెలంగాణ రిసోర్స్ సెంటర్ (టిఆర్‌సి) తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుతో పాటుగా చరిత్ర, వారసత్వం పర్యావరణం లాంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగానే ఇప్పటి వరకూ ఈ అంశాలపై వచ్చిన పుస్తకాలకు జోడింపు ద్యావనపల్లి కలం నుంచి వెలువడిన ఈ తాజా పుస్తకం. ద్యావనపల్లి రచనలను గతంలో కూడా టీఆర్‌సీ

ప్రచురించిన సంగతి తెలిసిందే. భువనగిరిపై గతంలో కూడా కొన్ని పుస్తకాలు వచ్చినా వాటికంటే భిన్నమైంది ఈ పుస్తకం. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతర తాజా విశేషాలు ఇందులో చోటు చేసుకున్నాయి. చరిత్ర, వారసత్వంపై అందరికీ ఆసక్తి పెంచాలనే ఉద్దేశంతో ఈ పుస్తకం తక్కువ ధరలో అందించేందుకు వీలుగా ఎకానమీ ఎడిషన్‌గా తీసుకువస్తున్నాం.

కోటగోడలు, ప్రాంగణాల గురించి ఈ పుస్తకంలో ద్యావనపల్లి చక్కగా వివరించారు. పుస్తకం చదువుతుంటే మనస్సు మాత్రం భువనగిరికి వెళ్ళి కోటను సందర్శిస్తున్నట్లుగా ఉంది. కళ్ళకు కట్టినట్లుగా అని అంటుంటాం. భువనగిరి గురించి స్థానికులకు కూడా తెలియని ఎన్నో విశేషాలు వెల్లడించారు. ఆ కొండను, కోటను, ఊరిని చూసిన వారు ఈ పుస్తకం చదివితే తాము సందర్శించింది కొంత మాత్రమేనని, చూడాల్సింది కొండంత ఉందని అనుకోవడం ఖాయం. అలా చూస్తుంటే మనకు తెలిసే చరిత్ర మనల్ని ఆశ్చర్యచకితుల్ని చేస్తుంటుంది.

ఒకనాడు ఆదిమ మానవుడు తన చరిత్రను బొమ్మల రూపంలో చెక్కి భావితరాలకు అందించాడు. ఆ బొమ్మలను అర్థం చేసుకొని నాటి చరిత్రను తెలుసుకునేందుకు నేటి మానవుడు ప్రయత్నిస్తున్నాడు. చరిత్ర తెలియని జాతి తన విశిష్టతను, బలాన్ని కోల్పోతుంది. అలాంటి ముప్పు రాకుండా ఉండాలంటే ఒక జాతి తన గతం గురించి తెలుసుకోవాలి. వర్తమానంలో జీవించాలి. భవిష్యత్తు గురించి బాధ్యతాయుతంగా ఆలోచించాలి. వర్తమానం అనేది వర్తమానానికే పరిమితం కాదు. గతం నుంచి పుట్టుకొచ్చిన వర్తమానం భవిష్యత్తుకూ పునాదిని వేస్తుంది. వర్తమానంలో జీవించడం అంటే గతాన్ని తవ్వుకోవడం, భవిష్యత్తును నిర్మించుకోవడం. త్రికాలాల మధ్య వంతెన చరిత్ర. ఆ వంతెన మీదుగా భువనగిరిని చేరుకుంటే...

దక్కన్ పీఠభూమిలో ఉన్న ప్రముఖ ఏకశిలా పర్వతాల్లో ఒకటి భువనగిరి కొండ. అంతేకాదు, యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా పొందిన ఆస్ట్రేలియాలోని ఉలూరు స్నానబండ (Batholith) కంటే భువనగిరి పెద్దదని ద్యావనపల్లి వాటి కొలతలతో సహా పేర్కొనడం మన ప్రాంతంపై మన గౌరవాన్ని పెంచింది. చరిత్ర పూర్వ యుగంలో భువనగిరి కొండ ఏర్పడిన తీరును ఈ పుస్తకంలో వివరించారు. రాక్షసగుళ్ళ యుగాన్నీ ప్రస్తావించారు. ఆ కాలానికి చెందిన ప్రజలు పూజించిన స్థలాన్ని ద్యావనపల్లి గుర్తించడం విశేషం. చరిత్రకారుల కంటికి సోకని, వారు

పూర్తిస్థాయిలో విశ్లేషించలేకపోయిన మరెన్నో ఆధారాలను కూడా ప్రస్తావించారు. అలా ఇంత వరకు భావించినట్లు భువనగిరి కోటను మొదట చాళుక్యులు కట్టించారని కాక విష్ణుకుండులే కట్టించారనడానికి నిదర్శనంగా వారి రాజచిహ్నాలు, నాణేల వంటి ప్రామాణిక వస్తుగత ఆధారాలను చూపించారు. దాంతో ఈ కోట చరిత్ర మరో ఆరు వందల ఏండ్లు వెనక్కు వెళ్ళింది. ద్యావనపల్లి ఇంతకు ముందు పుస్తకంలో ప్రకటించినట్లు భువనగిరిలో భువనేశ్వరాలయ శిథిలాలు, భైరవ శిల్పం బయటపడటం ఆయన దార్శనిక పరిశోధనకు నిదర్శనం. వాటిపై అధ్యయనాలు జరగవలసి ఉంది.

ఒక క్రమపద్ధతిలో రచయిత పాఠకులను ముందుకు తీసుకెళ్తారు. చారిత్రక యుగంలో ఇక్కడి కోట, ఆలయాల నిర్మాణం, అందులో వివిధ రాజవంశాల పాత్రను వివరించారు. క్రీ.శ.1100 మొదలుకొని జరిగిన చరిత్రను విపులంగా తెలిపారు. పలు రాజవంశాల పాలనను చవిచూసిన భువనగిరి ముస్లిం రాజుల ఏలుబడినీ చూసింది. తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన రావి నారాయణరెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, భూదాన ఉద్యమానికి తొలి ఊపిరినిచ్చిన ప్రముఖులనెందరినో ఈ ప్రాంతం అందించింది. ఆ విశేషాలన్నీ ఈ రచనలో ఉన్నాయి.

రకరకాల శిల్పాలు, శాసనాలు, ఫిరంగులు లాంటి వాటి గురించి మరియు స్నానఘట్టాలు, ఏనుగుల బావి, రాజభవనం, ఫౌంటెయిన్ తదితరాలను వివరించారు. నిర్మాణ వైచిత్రిని, అలంకరణలను, భువనగిరి పరిసర కట్టడాల గురించి వివరించారు. రెండు మట్టి కోటలు శిథిలమైపోయిన తీరును తెలిపారు. భువనగిరిని పర్యాటక కేంద్రంగా ఎలా తీర్చిదిద్దవచ్చో పేర్కొన్నారు. పలు అభివృద్ధి ప్రణాళికలను కూడా ప్రస్తావించారు. భువనగిరి కోట నిర్మాణంపై జనబాహుళ్యంలో ప్రచారంలో ఉన్న కథలను కూడా వివరించారు. సర్వాయి పాపన్నతో ఈ కోటకు గల అనుబంధాన్ని పేర్కొన్నారు. ఇక చివర్లో వివిధ శాసనాల గురించి వివరించారు. భువనగిరిలో జరిగిన పదకొండవ ఆంధ్ర మహాసభ ప్రత్యేకతను వివరించారు.

చరిత్రను వివరించేందుకు, అక్కడి కట్టడాల ప్రాశస్త్యాన్ని తెలిపేందుకు మాత్రమే రచయిత పరిమితం కాలేదు. సప్త గుండాలు లాంటి వాటిని ఏ విధంగా అభివృద్ధి చేసుకోవచ్చో సూచించారు.

భువనగిరి ప్రాంతం ఇప్పుడు HMDA పరిధిలోకి చేరింది. జాతీయ రహదారిపై ఉన్న ఈ ప్రాంతాన్ని సాహస క్రీడలకు నిలయంగా చేయాలని, ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం భావించడంతో మునుముందు ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందే అవకాశం కనిపిస్తోంది. మరో యాభై, అరవై ఏళ్ళ కాలాన్ని, నాటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని మాస్టర్ ప్లాన్ రూపొందించుకొని దాన్ని సక్రమంగా అమలు చేస్తూ పరిసర ప్రాంతాలను సైతం ఈ అభివృద్ధిప్రణాళికలో భాగం చేయాలి. చుట్టుపక్కల విశేషాలతో దీన్నొక పర్యాటక సర్క్యూట్‌గా కూడా తీర్చిదిద్దాలి. బస్సు, రైలు...ఇలా వివిధ ప్రయాణ వసతులను మెరుగుపర్చాలి. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు భువనగిరిని ఓ సందర్శనీయ స్థలంగా ప్రకటించాలి. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం చొరవ చూపాలి.

సాధారణంగా చారిత్రక, వారసత్వ ప్రాధాన్య కట్టడాలకు ఆకతాయిల నుంచి ముప్పు పొంచి ఉంటుంది. దాన్ని నివారించాలి. స్థానికుల్లో కోట, కొండ, చారిత్రక ఆధారాలు, కట్టడాల పరిరక్షణపై అవగాహన పెంచాలి. పాఠశాల విద్యార్థులు, ఆసక్తి గల స్థానికులతో నిరంతర నిఘా / సమాచార / తోడ్పాటు బృందాలను ఏర్పాటు చేసుకోవాలి.

స్మార్ట్ సిటీల తరహాలో హెరిటేజ్ పట్టణాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని పట్టణాలకు ప్రత్యేక గుర్తింపును ఇవ్వాల్సిన అవసరం ఉంది. అలాంటి గుర్తింపును గనుక భువనగిరి పొందితే ఇక్కడి వారసత్వ కట్టడాలకు మరింత రక్షణ కూడా లభిస్తుంది. అంతేగాకుండా ప్రపంచ వారసత్వ కట్టడాల జాబితాలో లేదా ఆ స్థాయి ఇతర వారసత్వ జాబితాల్లో కూడా చోటు చేసుకునే స్థాయి భువనగిరి కొండకు ఉంది. ఆ దిశలో కూడా ప్రభుత్వం తగు చర్యలు తీసుకునేందుకు ఈ పుస్తకం ప్రేరణను అందిస్తుందని ఆశిస్తున్నాం.

టిఆర్‌సి ప్రచురించిన పుస్తకాలను అమితంగా ఆదరించినట్లుగానే, ఈ పుస్తకాన్ని కూడా పాఠకులు ఆదరిస్తారని కోరుకుంటున్నాం.

వేదకుమార్.యం

**(Vedakumar. M)**
Governing Council Member
INTACH

హైదరాబాద్,
25 నవంబర్, 2016.

# 1
# చరిత్ర

# చరిత్ర

భారతదేశంలో దక్కను పీఠభూమి సహజమైన ఏకశిలా పర్వతాలకు ప్రత్యేక నిలయం. అలాంటి ఏకశిలా పర్వతాల్లో మైసూరు పీఠభూమి పైనున్న 'నందికొండ' తరువాత చెప్పుకోదగిన ఎత్తైన పర్వతం 'భువనగిరి'. ఆ తరువాత స్థానంలో పేర్కొనేదైన వరంగల్‌లోని 'ఏకశిల' ఏకంగా యావత్ తెలుగు దేశానికి 150 సంవత్సరాలు రాజధానిగా వర్ధిల్లింది. కాని దాని కంటే ఏడు వందల సంవత్సరాల ముందు నుంచే భువనగిరి తెలుగు రాజ్యాల సైనిక శిబిరంగా, సామంత రాజధానిగా వర్ధిల్లింది. పైగా క్రీ.శ.1123 నాటికే తెలుగు దేశంలో పేరొందిన తీర్థక్షేత్రంగా కూడా వర్ధిల్లినట్లు భువనగిరిలోనే చాళుక్య రాజ్య సర్వసైన్యాధ్యక్షుడు కేశియరసర్ అనే దండనాయకుడు వేయించిన శాసనం తెలుపుతున్నది. పేరొందిన తీర్థక్షేత్రాలు సహజంగా అందమైన ప్రకృతిలో వర్ధిల్లుతాయి. భువనగిరిలో అందమైన ప్రకృతిలో ఉన్న చారిత్రక నిర్మాణాలు భువనగిరికి సువర్ణానికి సువాసన అబ్బిన స్థితిని చేకూర్చాయి.

## 'భువన'ం పైనే పెద్ద 'గిరి'


భువనగిరి నిజంగానే ఈ భువనం (భూమి) పైనున్న అతిపెద్ద 'స్నానబండ' (Batholith). ఐక్య రాజ్యాల విద్యా సామాజిక సాంస్కృతిక సంస్థ (UNESCO) ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించిన ఆస్ట్రేలియాలోని ఉలూరు బాతోలిత్ కంటే భువనగిరి బాతోలిత్ ఎత్తులోను, వైశాల్యంలోను పెద్దది. 2.5 బిలియన్ సంవత్సరాల కిందటి నుంచి రూపాంతరం చెందిన భువనగిరి స్నానబండ ఎత్తు 1410 అడుగులు కాగా ఉలూరు బాతోలిత్ ఎత్తు 1142 అడుగులు మాత్రమే. అట్లాగే ఉలూరు బాతోలిత్ చుట్టుకొలత 9.4 చ.కి.మీ. కాగా భువనగిరి బాతోలిత్ చుట్టుకొలత 9.63 చ.కి.మీ. కాబట్టి ఇప్పటికైనా మన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఘనమైన విషయాన్ని ప్రపంచమంతా చాటి చెప్పాలి. తదభివృద్ధికై కృషి చేయాలి.

## బృహత్ శిలాయుగపు ఆలయాలు

భువనగిరి ఏకశిలా పర్వతం భూమట్టానికి 600 అడుగుల ఎత్తుతో కొన్ని కోట్ల సంవత్సరాల కిందట భూమి నుంచి ఉప్పొంగిన లావా నిర్మితం. దాని మధ్యలో అక్కడక్కడా ఏర్పడిన గుహలు, దాని పరిసరాలు ఆది మానవుని కాలం నుండి ఆధునిక మానవుని కాలం వరకు ప్రజలకు ఆశ్రయం ఇస్తూనే వస్తున్నవి. అందుకు నిదర్శనంగా ఈ కొండ పాదం నుండి రైలు మార్గం దగ్గర దాకా ఆది మానవుల సమాధులైన కెయిరనులు లేదా రాక్షసగుళ్ళు చాలా కన్పిస్తున్నాయని ఆచార్య బిరుదురాజు రామరాజు గారు ప్రాచీన కట్టడాలు – భోనగిరి అనే వ్యాసంలో రాశారు. వ్యవసాయ విస్తరణలో అవన్నీ ధ్వంసమైనప్పటికీ గుట్ట కిందున్న మల్లన్న గుడి ముందట ఇప్పటికీ ఒక రాక్షస గుడి కనిపిస్తుంది.

సుమారు రెండు నుండి మూడు వేల సంవత్సరాల కిందట ఇక్కడ మనుగడ సాగించిన ఆ రాక్షసగుళ్ళ యుగానికి చెందిన ప్రజలు పూజించిన స్థలాన్ని ఈ పుస్తక రచయిత గుర్తించి వెలుగులోకి తెచ్చాడు. ఈ పూజాస్థలం భువనగిరిని ఎక్కుతున్నప్పుడు కోట మొదటి ద్వారానికి కొంచెం ముందుగా ఎడమ పక్కనున్న రాతి గుండ్లు ఏర్పరిచిన గుహ కుడి గోడపైనుంది. ఆ స్థలంలో అడుగు వెడల్పు,





రాక్షసగుళ్ళ (ఇనుప) యుగపు 'భువన' దేవత గుడి – చిత్రం


అడుగున్నర పొడవు కొలతలతో అండాకారంలో ఐదు వలయాల రేఖా చిత్రం చెక్కి ఉంది. ఈ వలయాలను లోహపు ఆయుధంతో... బహుశా ఇనుప ఉలితో చుక్కలు చుక్కలుగా చెక్కారు. ఈ అండాకారపు వలయాల రేఖా చిత్రాన్ని ఇంగ్లీష్‌లో జియోమెట్రిక్ డిజైన్ అంటారు. ఆధునిక వ్యోమగాములు/ఖగోళ శాస్త్రజ్ఞులు కూడా మన విశ్వం సర్పిలాకార వలయాల (స్పైరల్) రూపంలో ఉందని చెప్పటం గమనార్హం. ప్రపంచంలోనే అత్యంత ప్రాచీనమైనదిగా చెప్పబడుతున్న రుగ్వేద సాహిత్యం కూడా విశ్వం బృహత్ అండాకారంలో ఉందని, దాని కార్యకలాపాలను నడిపించేవాడు బృహణస్పతి అని పేర్కొంది. ఈ బృహణస్పతినే గణపతి అన్నారు. అతని ముఖం ఏనుగు తల ఆకారంలో ఉంటుందన్నారు. భువనగిరి ఏకశిలా పర్వతం కూడా ఏనుగు ఆకారంలోనే కన్పిస్తుండడం గమనార్హం. ఏనుగు తల గల దేవుడు (గణపతి) తొలి తరపు (7వ శతాబ్ధం) విగ్రహం కూడా భువనగిరిలో ఇప్పటికి పూజలందుకుంటున్నది.

ఆచార్య కె.పుల్లారావుగారి పరిశోధనల్లో మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న ముడుమాల్‌లోని బృహత్‌శిలా యుగపు మానవులకు ఖగోళశాస్త్రం పరిజ్ఞానముందని ప్రాథమికంగా తేలింది. అదే నేపథ్యంలో అదే యుగానికి చెందిన భువనగిరి బృహత్‌శిలా యుగపు ప్రజలకు కూడా ఖగోళశాస్త్ర పరిజ్ఞానం ఉందని చెప్పడానికి వీరు చెక్కుకున్న అండాకారపు వలయాల చిత్రం (విశ్వం ప్రతిరూపం) నిదర్శనమని, ఆ బృహత్ అండమే భువనగిరి అని పేరు రావడానికి భూమిక అయ్యిందని చెప్పవచ్చు.

బృహత్ శిలా యుగపు మనుషులు ఇనుప లోహాన్ని కనిపెట్టి విరివిగా వాడారు. వారు పూజించిన ఇనుప లోహ దేవతను మామ్మాయమ్మ అనేవారు. శిథిల స్థితిలో ఉన్న అలాంటి మామ్మాయి గుడి భువనగిరి కింద ఉత్తరం వైపున ఉంది. ఆ గుడిని ఇటీవల స్థానికులు పునరుద్ధరించడంతో దాని పాతదనం ఇప్పుడు కన్పించదు. కాని, ఆ గుడిలో ఇప్పటికీ ఉన్న మామ్మాయి విగ్రహం మాత్రం పాతదే. దాన్నిప్పుడు పోచమ్మ అంటున్నారు.

బృహత్ శిలా యుగానికి చెందిన చిత్ర లేఖనాలు భువనగిరి పైనున్న సప్తగుండాల్లో 6వ గుండం (పై నుంచి 2వది) పక్కనున్న గుహలో ఉన్నాయి. ఆ యుగపు మానవులకు చిత్రలేఖనాలు దేవుళ్లు. కాబట్టి వాటిని అప్పుడప్పుడు పూజించడానికి వెళ్ళేందుకు వీలుగా మెట్లు చెక్కారు. వర్షాకాలంలో దూకే జలపాతానికి సమీపంలో ఆహ్లాదకరమైన పరిసరాల్లో ఈ గుహాచిత్రాలు ఉండడం గమనార్హం. ఈ గుహాలయం తర్వాత విష్ణుకుండులో, వారి తరువాతి చాళుక్యులో జలపాతపు నీటిని ఆపడానికి 14 అంగుళాల పొడవైన ఇటుకలతో ఆనకట్ట కట్టారు.

## విష్ణుకుండుల కాలంలో...




క్రీ.శ.4 నుండి 6 శతాబ్దాల మధ్య కాలంలో భువనగిరి కోటను విష్ణుకుండులు కట్టించారని చెప్పవచ్చు. ఆ వంశపు రాజు విక్రమేంద్ర భట్టారకవర్మకు సంబంధించిన నాణెం ఒకటి భువనగిరి మూడవ ద్వారం వద్ద దొరికింది. ఆ నాణెం క్రీ.శ. 567లో వేయించినది. పీనుగుల దర్వాజాగా పిలుస్తున్న కోట ప్రవేశ మార్గం దగ్గర కూడా విష్ణుకుండుల శిలాశాసనం ఒకటుంది. దాన్ని ఎవరూ ఇప్పటివరకు గుర్తించలేదు, చదువలేదు. అలాగే కోటగోడ పైభాగంలో చెక్కిన లంఘిస్తున్న సింహం శిల్పాన్ని, మొదటి కోటగోడ ప్రవేశద్వారం ఎడమవైపున కోటగోడ బయటి వైపున్న మరో లంఘిస్తున్న సింహం శిల్పాన్ని ఇప్పటివరకు ఏ చరిత్రకారుడూ చూడలేదు. అవి విష్ణుకుండుల రాజచిహ్నాలు. ఈ భువనగిరికి సమీపంలోనే విష్ణుకుండి రాజధానులు కీసర, ఇంద్రపాలనగరం ఉండడం గమనార్హం.

రాష్ట్రకూటుల కాలంలో (క్రీ.శ. 753-973) భువనగిరి జైన మతస్థుల ప్రభావానికి లోనైనట్లు భువనగిరి పరిసరాల్లో ఇప్పటికీ కన్పిస్తున్న జైన తీర్థంకరుల శిల్ప ఖండికలు స్పష్టపరుస్తాయి. తదనంతర కాలంలో జైనుల విగ్రహాలు హిందువుల (శైవుల) ఆగ్రహానికి గురై ధ్వంసమయ్యాయి.

## చాళుక్యుల కాలంలో...

భువనగిరి ప్రాచీన ప్రాశస్త్యాన్ని తెలిపే భువనేశ్వరాలయం ఈ పట్టణానికి తూర్పు/ఆగ్నేయ దిశలో ఉండేది. దాన్ని ఐదారు వందల సంవత్సరాల కింద బహమనీ సుల్తానులో, కుతుబ్షాహీ సుల్తానులో కూల్చి దాని స్తంభాలు, ఇతరత్రా శిథిల శిలలతో జమాలె బహార్ దర్గా, గోరీలు కట్టారు. ఇంకా మిగిలిపోయిన ఆలయ శిథిలాలు, ఒక అందమైన భైరవ శిల్పం ఇటీవల బయటపడ్డాయి. భువనేశ్వరాలయం ఎప్పటి నుంచి మనుగడలో ఉండేదో చెప్పలేము కాని, ముస్లిముల కూల్చివేతనాటికి ఉన్న ఆలయాన్ని మాత్రం 12వ శతాబ్దారంభంలో కాకతీయ రాజు రెండవ బేతరాజు కట్టించి ఉండవచ్చు అని ఆచార్య బిరుదురాజు రామరాజుగారు భావించారు. అందుకు నిదర్శనం బేతరాజుకు, అతని సామ్రాట్టు ఆరవ విక్రమాదిత్య చాళుక్యునికి 'త్రిభువనమల్ల' అనే బిరుదు ఉండడం అని రామరాజుగారు రాశారు. తరువాత కాలంలో 'త్రిభువనగిరి' పదంలోని 'త్రి' లుప్తమై 'భువనగిరి' మిగిలిందని వారి వివరణ.

భువనగిరి మీదున్న కోట, దాని కింద ఉన్న రెండు మట్టి కోటలను కలిపి త్రిభువనగిరి అని పిలిచారేమో!

కందూరు చోడ రాజుల శాసనాలు మాత్రం రామరాజు గారి పరిశోధనలకు భిన్నంగా ఆ చోడుల సామంతులే భువనగిరిలో రెండు దేవాలయాలను కట్టించారని, ఆ ఆలయాలకు పలువురు రాజన్యులు దానాలు చేశారని తెలుపుతున్నాయి. కందూరు చోడులు దక్షిణ తెలంగాణను నల్లగొండ దగ్గరి పానగల్ (రాజధాని) నుండి పాలించారు. క్రీ.శ.1105లో భీమదేవ చోడరాజు నుంచి తిప్పపర్తి గ్రామాన్ని దానంగా పొందిన కావలియ బ్రహ్మదేవయ్య భువనగిరిలో కట్టించిన బ్రహ్మేశ్వర ఆలయం, మఠాలకు క్రీ.శ.1106 ఏప్రిల్ 8 నాడు కొలనుపాక రాజు పరమార జగద్దేవుడు దానాలు చేశాడని కొలనుపాకలోని ఒక శాసనంలో ఉంది.

భువనగిరిలోని మసీదు ముందట దొరికిన మరో శిలాశాసనంలో సొడ్డలయ్య అనే దండనాయకుడు భువనగిరిలోని భీమనారాయణ స్వామి ఆలయానికి దానాలు చేసే సందర్భంలో భీమ దండనాయకున్ని స్తుతించడం కన్పిస్తుంది. ఈ భీమ దండనాయకుడు కందూరు చోడరాజు భీమదేవుడు అనేవాడే. ఈ భీమనారాయణ ఆలయాన్ని క్రీ.శ. 11వ శతాబ్ది చివరి పాదంలో భీమదేవచోడుని తల్లి మైలాంబ కట్టించినట్లు శాసనాల అధ్యాయనం ద్వారా అవగతమవుతుంది. ఈ ఆలయం ఇప్పుడు భువనగిరి పట్టణంలో ఉంది.

క్రీ.శ. 1108లో భువనగిరి రాజధానిగా చాళుక్యుల వద్ద దండనాయకుడిగా పరిపాలన చేసిన ఎట్టి బీరమరడ్డి జనగామ జిల్లాలో ఉన్న బైరానిపల్లి జైనాలయానికి మరమ్మత్తులు చేయించి జైన మునులకు దానాలు చేశాడని అక్కడి శాసనంలో ఉంది.


కోటలో రాజమార్గం




క్రీ.శ. 12వ శతాబ్దారంభంలో కందూరు చోడులు, కాకతీయులు, ఇంకా కొందరు స్థానిక రాజవంశీయులు కూడా కళ్యాణి చాళుక్య రాజులకు సామంతులుగా, దండనాయకులుగా, సైన్యాధ్యక్షులుగా ఉండేవారు. అలాంటివారిలో లక్ష్మీదేవుడు అనే ఒక దండనాయకుడు చాళుక్యరాజు త్రిభువనమల్లుని కాలంలో క్రీ.శ. 1111లో వైశాఖ పౌర్ణమి నాడు చంద్రగ్రహణ సమయంలో భువనగిరి కరణాలతో కలిసి భువనగిరిలోని సోమేశ్వర ఆలయానికి శాశ్వత గండదీపం (నందవీగ) దానం చేసినట్లు తెలిపే ఒక శిలా శాసనం 1976లో భువనగిరిలోనే లభించింది. సోమేశ్వరాలయం ఇప్పుడు పచ్చలకట్ట సోమేశ్వరాలయంగా పిలువబడుతున్నది. చాళుక్య రాజుల సర్వసైన్యాధ్యక్షుడైన కేశియరసర్ పై ఆలయానికే క్రీ.శ. 1123లో గానుగలవాండ్ల నుంచి వచ్చే పన్ను బకాయిలను దానం చేసిన మరో శాసనమూ భువనగిరిలో దొరికింది.

సరిగ్గా 23 సంవత్సరాల తరువాత... అంటే 1146 ఏప్రిల్ 15న (వైశాఖ శుద్ధ త్రయోదశి) సాక్షాత్తూ కళ్యాణి చాళుక్య చక్రవర్తి జగదేకమల్లుడు భువనగిరిలోని సోమేశ్వరాలయానికి వచ్చి దేవునికి, పూజార్లకు నెలనెలా కావలసిన సదుపాయాలకోసం పన్నుల నుంచి వచ్చే ఆదాయాన్ని, కొన్ని భూములను దానం చేసినట్లు తెలిపే మరో శిలాశాసనం స్థానిక ఖాజీ ఇంటి వెనుకున్న బావి దగ్గర దొరికింది. భువనగిరిని జగదేకమల్లుని సామంతునిగా పాలించిన విద్దమయ్య క్రీ.శ. 1156 ప్రాంతంలో సమీపంలోని వడపర్తిలో కందర్పేశ్వరస్వామి ఆలయాన్ని, చందుపట్లలో విద్దేశ్వరస్వామి ఆలయాన్ని కట్టించాడని తెలిపే శాసనాలూ లభించాయి.

భువనగిరికి తూర్పు వైపున క్రీ.శ. 11వ శతాబ్దంలో ప్రతిష్టించిన వటుక భైరవ శిల్పం ఇటీవలి తవ్వకాల్లో అనుకోకుండా బయల్పడింది. 'రూపధ్యాన రత్నావళి' అనే శిల్ప శాస్త్ర గ్రంథం ప్రకారం అష్టభైరవులతో పాటు స్వర్ణాకర్షణ భైరవున్ని, వటుక భైరవున్ని పూజించే ఆచారం భారతదేశంలో ఉంది. తత్కల్పంలో వటుక భైరవుని రూపధ్యాన శ్లోకం ఇలా ఉంది.

వికీర్ణలోహిత జటం త్రినేత్రం రక్త విగ్రహమ్
శూలం కపాలం పాశంచ డమరుం దధతం కరైః॥
నానా రూపైః పిశాచైశ్చ నానా రూప గణైర్వృతమ్
శ్వానారూఢం చ నిర్వాణం వటుకం భైరవం భజే॥

(అర్థం : శ్రీ వటుక భైరవుడు ఎర్రని శరీరచ్ఛాయలతో, మూడు కనులతో, విడివడిన ఎర్రని జడలతో, నాల్గు చేతులతో, నానా రూపములు గల పిశాచములతో, గణములతో శునక (కుక్క) వాహనంతో ఉండును. ఈ స్వామి కుడి వైపున కింది చేతిలో శూలం, పై చేతిలో డమరుకం, ఎడమ వైపున కింది చేతిలో కపాలం, పై చేతిలో పాశం పట్టుకుని ఉండును. అలాంటి వటుక భైరవున్ని భజించుచున్నాను.)

ఈ శిల్ప లక్షణాలన్నీ భువనగిరిలో బయటపడిన వటుక భైరవుని శిల్పంలో ఉన్నాయి. ఈ ఏడు అడుగుల ఎత్తైన శిల్పం కింద కన్పించిన పానవట్టం రంధ్రంలో విడిగా శునక శిల్పం దిగేసి ఉండేది. ఇప్పటికే అది ధ్వంసం కాకుండ ఉంటే భవిష్యత్‌లో ఎప్పటికైనా బయటపడవచ్చు. హిందూ రాజులు తమ ప్రాంతం / రాజధానిపై ముస్లింల దాడి తప్పదనుకున్నప్పుడు (ఇలా) తమ ప్రధాన దైవం విగ్రహాలను భూమిలో దాచుకొనేవారు.

ఇటీవల బయటపడిన
వటుక భైరవుడు



వటుక (బాల) భైరవున్ని కార్తీక మాసంలో మొదటి 8 రోజులు (భైరవాష్టమి) పూజిస్తే పాపాలు హరించి పాపాయిలు కలుగుతారని హిందువుల నమ్మకం. ఇలాంటి నమ్మకం తెలంగాణలో క్రీ.శ. 1000 సంవత్సరం నాటికే ప్రశస్తంగా ఉండేదనడానికి నిదర్శంగా ఆ కాలంలో అలంపూరు వాసి మంథాన భైరవుడు

రాసిన 'భైరవతంత్రం' అనే సంస్కృత గ్రంథాన్ని చూపవచ్చు. 'విజ్ఞాన భైరవ తంత్రం' ప్రకారం వామాచార (తాంత్రిక) మత శాఖ అనుయాయులు ఒక క్రమ పద్ధతిలో చేసే లైంగిక సాధన ద్వారా కూడా ముక్తిని సాధించవచ్చు అని విశ్వసించేవారు.

భువనగిరి భైరవ శిల్ప లక్షణాలను బట్టి అది క్రీ.శ. 11వ శతాబ్దపు చాళుక్యులు / కందూరు చోడుల కాలం నాటిదని స్థపతి డా. ఈమని శివనాగిరెడ్డిగారు చెప్పారు. దక్షిణ భారతదేశంలోనే అరుదైన ఈ ఏడడుగుల ఎత్తైన విగ్రహాన్ని ఈ పుస్తకాన్ని ఆవిష్కరించిన రోజే (27.11.2016) యాదాద్రి–భువనగిరి జిల్లా కలెక్టర్ శ్రీమతి అనిత రామచంద్రన్ భువనగిరి వారసత్వ సంఘం కృషితో భువనగిరి ప్రాంగణంలో ఆవిష్కరించారు.

కోటలోని మూడవ ప్రవేశ ద్వారాన్ని పీనుగుల దర్వాజా లేదా పీనుగుల దిబ్బ అని పిలుస్తారు. ఆ దర్వాజాకు రెండు వైపులా ఉన్న నాలుగు శాసనాలను ఇప్పటివరకూ ఎవరూ సరిగ్గా చదువలేకపోవడం వలన ఆ కాలం (12వ శతాబ్దం పూర్వార్థం) నాటి మరెన్నో చారిత్రక విషయాలు తెలియడం లేదు. కాబట్టి పురావస్తు శాఖ పీనుగుల దర్వాజా ప్రాంతంలో తవ్వకాలు, పరిశోధనలు చేపట్టవలసి ఉంది.

## కాకతీయుల కాలంలో...

భువనగిరి క్రీ.శ. 12వ శతాబ్దం నుంచి క్రీ.శ. 1323 వరకు వరంగల్ రాజధానిగా తెలుగు దేశాన్ని పాలించిన కాకతీయుల ఆధీనంలో ఉంది. వారి కాలపు శాసనాలు, ఇదమిత్థమైన కట్టడాలు భువనగిరిలో ఇప్పటివరకైతే వెలుగు చూడలేదు. కాని వారి కాలపు గ్రంథాలు వివరించిన పులిజూదం (పుంజీతం), పచ్చీసు (పాచికలాట), అష్టాచెమ్మ, వామన గుంటలాట మొదలైన ఆటలకు సంబంధించిన రేఖా చిత్రాలు భువనగిరి మీదున్న వంటశాల, అశ్వశాలల దగ్గర పరుపుబండపైన


వామనగుంటలు, పుంజీతం

గీసి ఉన్నాయి. కోట పహారా చేసే సైనికులు, వారి వంట మనుషులు ఖాళీ సమయాల్లో ఆయా ఆటలు ఆడుకునేవారని, యుద్ధంలో గెలుపు లక్ష్యంగా ఆ ఆటలు ఉండేవని తెలుస్తుంది. నాచన సోమన తన 'ఉత్తర హరివంశంలో', తదనంతరం పింగళి సూరన తన 'కళా పూర్ణోదయం'లో, సంకుసాల రుద్రకవి తన 'నిరంకుశోపాఖ్యానం'లో పాచికలాట (పచ్చీసు)ను గురించి వివరించినట్లు 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర'లో సురవరం ప్రతాపరెడ్డిగారు రాశారు. కొరవి గోపరాజు తన 'సింహాసన ద్వాత్రింశిక'లో పులిజూదం ఆటలను వర్ణించినట్లు సురవరం కింది విధంగా పేర్కొన్నారు.

తగులు విరివియైన కడుమెచ్చుగనాడుదు, పులుల మూట, జూదంబులలో
మిగులగ నేర్పరి బాగిడి తిగుటన్ సొగటాల నే నతి ప్రౌఢుండన్


'సీతమ్మ వామన గుంటలాట' అనే జానపద గేయం గురించి ఆచార్య బిరుదురాజు రామరాజు గారు ప్రస్తావించగా, ఆ ఆట గురించి డా. సుబ్బలక్ష్మి మర్ల తన 'తెలుగు జానపద సాహిత్యం – పౌరాణిక గేయాలు' అనే సిద్ధాంత గ్రంథంలో వివరించారు.

మొత్తమ్మీద భువనగిరిలో లభించిన 10 శాసనాలు విశదం చేసేదేమిటంటే, భువనగిరి కోటను క్రీ.శ.1100వ సంవత్సరం వరకే తెలంగాణలోని సామంతరాజులే నిర్మించారని, భువనగిరి ఒక ప్రసిద్ధమైన తీర్థ క్షేత్రం కూడా అని. ఈ కోట క్రీ.శ.1162 వరకు కళ్యాణి చాళుక్యులకు, ఆ తరువాత 1323 వరకు కాకతీయులకు సామంత రాజధానిగా మనుగడ సాగించింది. మరో పుష్కరకాలం వరకు మహమ్మద్ బిన్ తుగ్లక్ అనే ఢిల్లీ సుల్తాను దాడుల నేపథ్యంలో కాకతీయ రాజ్య పతనంతో అతలాకుతలమైనా క్రీ.శ.1336 ప్రాంతంలో ముసునూరి నాయకుల ఏలుబడిలోకి వచ్చింది. కాని మళ్ళీ అనతి కాలంలోనే దక్కన్‌లో ఏర్పడిన మరో ముస్లిం రాజ్యం స్థాపకుడు బహమన్ షా ఆధీనంలోకి వెళ్ళిపోయింది. ఆయనకు, ముసునూరి కాపయ నాయకునికి మధ్య క్రీ.శ.1350వ దశకంలో జరిగిన ఘర్షణల్లో కాపయ కొడుకు వినాయకుడు చనిపోయినందుకు విచారిస్తూ డా. దాశరథి తన "అమృతవల్లి తెలుగు తల్లి" అనే కావ్యంలో కాపయ నాయకునిపై కింది కవిత రాశాడు.

*భువనగిరి శాత్రవుల హస్తములను జిక్క*
*సుతు వినాయకునంపి గెల్చితి దాని;*
*భువనగిరి రక్ష సేయ నీ పుత్రు గూడ*
*బలి యొసంగితి, మరల శత్రులకు జిక్క.*


తదనంతరం కుదిరిన సంధిలో భువనగిరి ఉత్తర తెలంగాణ సరిహద్దుగా నిర్ణయించబడింది.

## పద్మనాయకుల కాలంలో...




మరో పుష్కర కాలంలో క్రీ.శ. 1369లో భువనగిరిని రాచకొండ పద్మనాయక రాజు అనపోత నాయకుడు ఆక్రమించాడు. తన రాజధానులైన రాచకొండ, దేవరకొండ, కోటలను భైరవ, ఆంజనేయ, గణపతి విగ్రహ ప్రతిష్టలతో అష్టదిగ్బంధనం చేశాడు. అలాంటి విగ్రహాలు భువనగిరి పైన, కింద పట్టణంలో ఇప్పటికీ కన్పిస్తాయి. అలా ప్రతిష్టించిన ఒక హనుమంతుని గుడి ప్రాంతం పేరు హనుమాన్‌వాడగా ప్రాచుర్యంలోకి వచ్చింది. ఇక్కడి హనుమంతుడు, సహజ శిలలో చెక్కిన వినాయకుడు పద్మనాయకుల కాలపువే.

భువనగిరి క్రీ.శ. 1369 నుంచి సుమారు ఐదు దశాబ్దాల కాలం అనపోతన, ఆయన వారసుల పాలనలో కొనసాగింది. అందుకు నిదర్శనమైన ఒక శిలా శాసనం ఖాజీ ఇంటి దగ్గర దొరికింది. అది అనపోతన కొడుకు సింగమనాయకుడు వేయించింది. ఆయన మంత్రి బాచయ వేయించిన శాసనమూ పీనుగుల దిబ్బ దగ్గర ఉంది. ఆయన చిన్నతాత మనుమడు కొరవి గోపరాజు రచించిన 'సింహాసన ద్వాత్రింశిక'లో క్రీ.శ. 1465 ప్రాంతంలో భువనగిరిలో పురాణ శ్రవణం జరిగేదని, ఆ నగర ప్రజలు శ్రీశైలం, అహోబిలం, ఓరుగల్లు, కాళేశ్వరం, ధర్మపురి యాత్రా సందర్శనలు చేసేవారని, వాటి వివరాలను ఒక అగ్రహారంలో ఒక పౌరాణికుడు తెలియజేసేవాడనే వివరాలు ఇలా ఉన్నాయి.




*భువనగిరి యొద్ద నొక్క యగ్రహారంబు డగ్గఱి యందు కొందరు సభ్యులు పురాణ శ్రవణంబు సేయుచున్న నట (తానును) చేరి వినునెడ నప్పౌరాణికుండు తీర్థఫలంబు లెరింగుచుచు*

## సుల్తానుల కాలంలో...

క్రీ.శ. 1432లో మళ్ళీ బహమనీ సుల్తానుల (అహ్మద్ షా) అధీనంలోకి వెళ్ళి ఇక 5 శతాబ్దాల పైబడి ముస్లింల పాలనలోనే ఉంది. బహమనీల వారసులు కుతుబ్షాహీలు, వారి తర్వాత వచ్చిన ముస్లిం రాజులు అసఫ్‌జాహీలు. అయితే మధ్య మధ్యలో... 15వ శతాబ్దారంభంలో కొంతకాలం విజయనగర రాజ్య సామంతుడు మాదయ లింగమ నాయకుడు, 16వ శతాబ్దారంభంలో కొంతకాలం ఓరుగల్లు సీతాపతి ఖానుడు, 18వ శతాబ్దారంభంలో కొంతకాలం సర్వాయి పాపన్న ఈ భువనగిరి కోటను ఆక్రమించి పాలించారని రామరాజుగారు రాశారు.

క్రీ.శ. 1550లో ఇబ్రహీం కుతుబ్‌షా గోల్కొండ సుల్తాన్ కావడానికి ఆయన సోదరున్ని భువనగిరి కోటలో బంధించినట్లు హెచ్.కె. షేర్వాని గారు రాశారు. ఇబ్రహీం కొడుకు హైదరాబాద్ నిర్మాత మహమ్మద్ కులీ కుతుబ్‌షాహీ కాలంలో గోండురాజు బాబీజీ భువనగిరి నుంచి ఆకులు, పోకలు పూర్వపు ఆదిలాబాద్ జిల్లా ప్రాంతానికి దిగుమతి చేసుకున్నట్లుగా అంకంరాజు కథ వలన తెలుస్తున్నది. కుతుబ్‌షాహీల కాలంలో భువనగిరి సైనిక కేంద్రంగా, జైలుగా, ఖజానాగా పని చేసింది. 1708 ఏప్రిల్‌లో సర్వాయి పాపన్న ఈ కోటను జయించి కొల్లగొట్టిన ధనంతో జనగామ జిల్లాలోని తాటికొండ కోటను బలోపేతం చేశాడు.

మసీదు



చాళుక్యుల కాలంలో ఉచ్ఛస్థితిని అనుభవించిన భువనగిరి మరోసారి 16, 17 శతాబ్దాలలో కుతుబ్షాహీల ఆధ్వర్యంలో ఆహ్లాదకరమైన స్థితిలో ఉన్నట్లు ఈ కొండ మీదున్న చారిత్రక అవశేషాల ద్వారా, ఆనాటి రచనల ద్వారా తెలుస్తున్నది. తారీఖ్–ఇ–జఫరా, తధ్కిరా వంటి సమకాలీన గ్రంథాలు గోల్కొండ చుట్టూ భోన్‌గిర్, నార్కొండ, పటాన్‌చెరు, ఇబ్రహీంపట్నం మధ్యనున్న 500 మైళ్ళ వైశాల్యంలో పూలు, ఫలాలతో కళకళలాడే పచ్చదనం విస్తరించి ఉండేదని వర్ణించాయి.

## ఆధునిక యుగంలో...

ఆధునిక యుగంలో 1944లో భువనగిరిలో జరిగిన నిజాం రాష్ట్ర ఆంధ్ర మహాసభ ద్వారా మితవాదుల నుండి కమ్యూనిస్టులు శాశ్వతంగా వేరు పడి తదనంతర కాలంలో ఘన విజయాలు సాధించారు. ఆనాటి సభాధ్యక్షుడు రావి నారాయణ రెడ్డి గురించి భువనగిరి కవి డా. కూరెళ్ళ విఠలాచార్య ఇలా కవిత రాశాడు.

*నాడు నేడును 'భువనగిరి వీరము'నకు*
*మాన్య కాంౖమెడు 'రావి' మరొక పేరు*

తెలంగాణ చరిత్రలో చోటు సంపాదించుకున్న మరెందరో నాయకులను భువనగిరి అందించింది. తెలంగాణా సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన రావి నారాయణరెడ్డితో పాటు ఆరుట్ల రామచంద్రారెడ్డి, జైని మల్లయ్య గుప్తా, భూదానోద్యమానికి తొలి ఊపిరినిచ్చిన భూదాన్ రామచంద్రారెడ్డి భువనగిరి బిడ్డలు. తెలంగాణ సాయుధ పోరాటంలో భాగంగా కమ్యూనిస్టు నాయకులు 1946–48 సంవత్సరాల కాలంలో ఆనాటి నైజాం సర్కారు అండదండలతో విజృంభించి విధ్వంసం సృష్టించిన రజాకార్లపైన వీరోచిత పోరాటం చేశారు. అయినా 1948 సంవత్సరంలో భువనగిరికి చెందిన ఒక 14 ఏళ్ళ పద్మశాలి పడుచు (నక్క ఆండాళమ్మ) భువనగిరి కోటలోకి పశువుల పేడ కోసం వెళ్ళినప్పుడు రజాకార్లు ఆమెను మానభంగం చేసి చంపినట్లు జానపదులు పాడుకునే ఉయ్యాల పాటను చెర్విరాల బాగయ్య, నక్క గోపి, కసిరెడ్డి వెంకటరెడ్డి గార్లు వెలుగులోకి తీసుకొచ్చారు.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో భువనగిరికి చెందిన పలువురు నాయకులు, కవులు తమ గళం, కలం సమాజానికి విన్పించారు. అలాంటి కవయిత్రుల్లో ఒకరైన బండారు జయశ్రీ ఇలా కవనం చేశారు.

భువనగిరి ఖిల్లా
తెలంగాణ జాతరకు
కొత్త పెళ్ళి కూతురిలా ముస్తాబై

విద్యుత్ కాంతుల్లో, వెన్నెల వెలుతురులో
తడిసి ముద్దవుతుంది.
ఈ సంబరాలు మూడునాళ్ళ ముచ్చట కాకూడదని
ఖిల్లా సాక్షిగా పయనిద్దాం... ప్రమాణం చేద్దాం
తెలంగాణ సాధిద్దాం...
జై తెలంగాణ.... జైజై తెలంగాణ

తెలంగాణ రాష్ట్రోద్యమ కాలంలోను, ఆ తరువాత కూడా భూ కబ్జాలకు పాల్పడి రాష్ట్రాన్ని తెర వెనుక నుండే అట్టుడికించిన ముఠా నాయకుడు నయీమ్‌ది కూడా భువనగిరే కావడంతో భువనగిరి చరిత్రలో ఒక మచ్చ నమోదైంది. నయీమ్ ఈ సంవత్సరంలోనే పోలీసుల కాల్పుల్లో మరణించిన సంగతి తెలిసిందే. నయీమ్ సన్నిహితులు, బాధితుల్లో హిందూ ముస్లింలు ఇరువురూ ఉండటం గమనార్హం.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఎవరెస్ట్ శిఖరాన్ని అతిచిన్న వయసులోనే అధిరోహించి రాష్ట్రానికి పేరు తెచ్చిన లంబాడి గిరిజన అమ్మాయి మాలావత్ పూర్ణ, హరిజన అబ్బాయి ఆనంద్‌లకు వారి గురువు బిజినేపల్లి శేఖర్‌బాబు శిక్షణనిచ్చింది ఈ భువనగిరి మీదనే.

ఇంతటి చారిత్రక వైభవ నేపథ్యంతో ఒక జిల్లాకు (యాదాద్రి) రాజధానియై రాష్ట్ర రాజధాని నగరం (హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ) పరిధిలోకి కూడా చేరిపోయి 163వ నంబర్ జాతీయ రహదారి మీద ఉంది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం భువనగిరిని అడ్వెంచర్, ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ప్రణాళికలు రచిస్తుండడం ముదావహం.



ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన
పూర్ణ ఆనంద్‌లను అభినందిస్తున్న
తెలంగాణ ముఖ్యమంత్రి




# 2
# పర్యాటకం

# పర్యాటకం

చారిత్రక ప్రాధాన్యమున్న భువనగిరి ప్రకృతి సౌందర్యానికి, సాహసకృత్యాలకు కూడా నెలవు. 600 అడుగుల ఎత్తున్న ఈ ఏకశిలా నగరం ఎక్కితేనే మనకు ఈ అందాలన్నీ కనబడగలవు. హైదరాబాదుకు 45 కిలోమీటర్ల దూరంలో భువనగిరి పట్టణం మధ్యలో ఉన్న ఈ బృహత్ శిల పైన కొన్ని, చుట్టుపక్కల కొన్ని దర్శనీయ స్థలాలున్నాయి. వాటిని కొండ పైకి ఎక్కుతూ ఒక్కొక్కటిగా ఇలా చూడవచ్చు.

**కోటగోడలు, ప్రాంగణాలు**

పట్టణం వైపున్న భువనగిరి గుట్టను ఏటవాలు స్థలం నుండి ఎక్కడం ప్రారంభించి ఓ వంద మెట్లు దాటాక కోట ద్వారానికి కుడివైపున, మనకు ఎడమ వైపున కోట



భువనగిరి కోటపైకి మెట్లు

గోడ లోపల రాతి గుండ్ల సముదాయం కన్పిస్తుంది. ఈ గుండ్లల్లో ఒక ఇనుప ఫిరంగి కూరుకుపోతున్నది. ఫిరంగికి, కోట ద్వారానికి మధ్యలో నాలుగు గుండ్లు ఒక గుహను ఏర్పర్చాయి. అందులో ఒక రాయి ఉపరితలానికి ఐదు వలయాల రేఖా చిత్రముంది. ఐదు వలయాలు పంచ భూతాలకు ప్రతీకలేమో! అడుగున్నర పొడవు, అడుగు వెడల్పు పరిమాణాలతో అండాకారంలో గీసిన ఆ రేఖాచిత్రాన్ని సుమారు మూడు వేల సంవత్సరాల కిందట ఇక్కడ నివసించిన బృహత్ శిలా యుగపు ప్రజలు విశ్వభువన భాండానికి... అంటే దేవునికి ప్రతిరూపంగా (చిత్రించుకొని) పూజించారు.

ఈ రేఖాచిత్రపు గుండ్ల నుండి కోట ద్వారంలోకి ప్రవేశించే ముందు కుడివైపుకు చూస్తే అల్లంత దూరంలో కోటగోడను ఆనుకొని మరికొన్ని గుండ్లు కన్పిస్తాయి. వాటికి ఆంజనేయుడు, వినాయకుని విగ్రహాలు చెక్కి ఉన్నాయి. భువనగిరిలో దొరికిన పద్మనాయక రాజు సింగమనాయకుని శాసనం ఆధారంగా, ఈ విగ్రహాల శిల్పరీతి ఆధారంగా వీటిని క్రీ.శ.1369లో సింగమ తండ్రి అనపోతనాయకుడు ఈ కోటను జయించిన సందర్భంగానో, లేదా మరో 20 సంవత్సరాలకు ఇక్కడికి వచ్చిన సింగమనాయకుడో చెక్కించారని చెప్పవచ్చు. పద్మనాయక రాజులు తమ కోటలకు అష్టదిక్కులా ఇలా వినాయక, హనుమ, భైరవ శిల్పాలను చెక్కించేవారు.


ఈ విగ్రహాల వెనుక కోట గోడకు మరికొన్ని శిల్పాలున్నాయి. వాటిల్లో ముందు కాలు ఎత్తి లంఘిస్తున్నట్లు కన్పిస్తున్న సింహం శిల్పం క్రీ.శ.4–6 శతాబ్దాల మధ్య తెలంగాణను పరిపాలించిన విష్ణుకుండి రాజుల అధికారిక చిహ్నాన్ని సూచిస్తుంది. విష్ణుకుండి వంశపు చివరి గొప్ప రాజు విక్రమేంద్ర భట్టారక వర్మకు సంబంధించిన



విష్ణుకుండుల రాజ చిహ్నం
లంఘిస్తున్న సింహం

నాణెం ఒకటి భువనగిరిపై దొరికింది. దీనిపైనున్న పీనుగుల దర్వాజా దగ్గర ఒక శిలా శాసనంలో కూడా విష్ణుకుండుల కాలపు అక్షరాలున్నాయి. వీటన్నింటి వల్ల భువనగిరి కోటను మొట్టమొదట విష్ణుకుండి రాజులు క్రీ.శ.5-6 శతాబ్దాల మధ్య కాలంలో నిర్మించారని చెప్పవచ్చు.

కోట ప్రవేశ ద్వారం అన్ని కోటలలాగే మూడు మలుపులతో శత్రు దుర్భేద్యంగా, హుందాగా ఉంది. ఇరుకైన మెట్ల వరుసలు అందంగా ఉన్నాయి. ఈ ద్వారానికి కొంత కాలం క్రితం వరకూ ఎత్తైన చెక్క తలుపులు ఉండేవి. వాటికి ఏనుగులు తోయకుండా నిరోధించే ఇనుప మేకులు పెద్ద పెద్దవి ఉండేవి. ఈ ద్వారం ఇప్పటికీ కొంతసేపు ఆగి చూడదగిన అందంతో అలరారుతున్నది. ద్వారాన్ని ఎక్కితే దాని పైనున్న ఆర్చిల్లో కన్పించే రంధ్రాలు ఆసక్తికరమైన చరిత్రను చెప్తాయి. 16-18 శతాబ్దాల్లో ఆ రంధ్రాల గుండా కోట కింది నుంచి వచ్చే శత్రు సైనికుల పైకి తుపాకి గుండ్లు పేల్చేవారు, సలసల కాగే నూనె పోసేవారు. ఈ ప్రధాన ద్వారం ఆనుకొని కుడివైపు కోటగోడలు భువనగిరి మీదికి సాగుతున్నాయి. కోటగోడల వెంబడే విశాలమైన మెట్లున్నాయి. ఆ మెట్లనెక్కుతూ కిందివైపు నుండి వచ్చే పిల్ల గాలులను ఆస్వాదిస్తూ, చుట్టూ ఆవరించి ఉన్న పట్టణం, గుట్టలు, పచ్చని ప్రకృతి, పంట పొలాలు, చెరువులు చూస్తూ ముందుకు సాగితే కొంత దూరం తర్వాత మరో ప్రవేశ ద్వారం వస్తుంది.

ఈ రెండవ కోట ద్వారం నుంచి నేరుగా కోట కింది వైపుకు సాగినా, కుడి వైపుకు తిరిగి ముందుకు సాగినా చాళుక్యుల కాలం నాటి కోటగోడలు, దర్వాజాలు, వారి కంటే ముందు కాలపు కట్టడాలు కూడా కన్పిస్తాయి. ఈ ప్రాంతాన్ని పీనుగుల దిబ్బ అంటారు. ఇక్కడి ఒక కోట గోడ పై భాగంలో విష్ణుకుండుల రాజచిహ్నామైన


రెండవ ప్రవేశ ద్వారం




లంఘిస్తున్న సింహం శిల్పం ఉంది. పీనుగుల దిబ్బ దగ్గరి దర్వాజాలో నాలుగు శిలాశాసనాల రాళ్ళు పొదిగి ఉన్నాయి. ఈ కోటగోడ ముగిసే దాకా ముందుకు సాగితే అక్కడ మరో చిన్న దర్వాజా ఉంది. పన్నెండవ శతాబ్దపు ఆ దర్వాజాకు ఇరువైపులా ఉన్న ద్వార పాలకుల విగ్రహాలను ఎవరో దుండగులు పూర్తిగా తొలిచేశారు. దర్వాజా పైగడపకు లక్ష్మీదేవికి ఏనుగులు తమ తొండాలతో అభిషేకం చేస్తున్నట్లున్న శిల్పం చాలా అందంగా ఉంది. లక్ష్మీదేవి విగ్రహాన్ని కూడా ఎవరో తొలిచేశారు. ఈ పీనుగుల దిబ్బ ప్రాంతంలో పురావస్తు శాఖ తవ్వకాలు జరిపితే చాలా విశేషాలు వెలుగు చూసే అవకాశం ఉంది.

రెండవ ప్రవేశ ద్వారం కంటే మూడవది చాలా ఉన్నతంగా ఉంది. దీన్ని చాళుక్యుల కాలం (క్రీ.శ.1100 ప్రాంతం) తర్వాత 15, 16 శతాబ్దాల్లో బహమనీలు, కుతుబ్షాహీ సుల్తానులు బాగా మరమ్మత్తు చేశారని తెలిపే వారి (ముస్లిం) వాస్తుశైలి పూర్వపు నిర్మాణాల మీద కన్పిస్తుంది. ఈ ద్వారంలో భాగంగానే రహస్య సొరంగ మార్గం ఉంది. అంతకు ముందు కాలపు ప్రవేశ ద్వారం తూర్పు వైపుకు ఉండగా దాన్ని మూసి వేయడం జరిగింది. అందువల్ల దాని ముందరున్న కట్టడం, దారి నిరుపయోగమయ్యాయి. ఈ ద్వారం దగ్గర ఒక ఫిరంగి శిథిల స్థితిలో ఉంది. దాని పక్కనే ఒక ఎత్తైన వేదిక కట్టి దాని మీద 16వ శతాబ్దంలో ఒక పొడవైన ఫిరంగిని పెట్టారు – కింది వైపు నుండి వచ్చే శత్రువులని పేల్చి వేయడానికి. ఈ ఫిరంగికి ఎడమ వైపున మరో ఫిరంగి గద్దె ఉంది కాని, దాని మీది ఫిరంగి మాత్రం గుట్ట కింది భాగంలో ఉన్న నీటి గుండంలో పడిపోయిందట.

మూడవ ప్రవేశ ద్వారాన్ని ఆనుకొని అనేక నిర్మాణాలు శిథిలావస్థలో ఉన్నాయి. వాటిల్లో అందమైన అండాకారపు రాతి కప్పుతో ఉన్న రెండు మూడు గజాల పొడవైన జలకుండికలు మన దృష్టిని ఆకర్షిస్తాయి. ఇంకా స్నానాల గదుల వంటి నిర్మాణాలున్నాయి. ఈ స్థలంలో కుతుబ్షాహీల కాలంలో ఫిరంగులను, వాటికి కావలసిన మందు గుండ్లను తయారు చేసిన రోళ్ళు, డాకళ్ళు మొదలైన ఆనవాళ్ళు కన్పిస్తాయి. స్థానిక బస్టాండ్ ఎదురుగా ఉన్న మడిగల వెనుక ఈ మధ్య కూడా ఫుట్‌బాల్ సైజులో ఉన్న ఒక ఇనుప గుండు దొరికిందట. ఆ ఇనుప గుండు కోట పైనున్న ఫిరంగుల్లో ఒక పెద్ద ఫిరంగి శత్రువుల పైకి పేల్చిందే.

## మంటపం, వంటశాల, అశ్వశాలలు

ఫిరంగి వేదికల వెనుక చిన్నపాటి మైదానముంది. అందులో ఒక పెద్ద వంటశాల ఉంది. దానినానుకొని ధాన్యాగారాలున్నాయి. ఈ వంటశాల మీది వైపు కూడా అనేక గదుల వరుసలున్నాయి. అవి సైనికుల ఆవాసాలో, అశ్వశాలలో లేక కార్యాలయ గదులో అయ్యుంటాయి. ఇక్కడ పరుపు బండ మీద సైనికులు ఖాళీ సమయాల్లో ఆడుకున్న పుంజీతం, పచ్చీసు, అష్టాచెమ్మ తదితర ఆటలకు సంబంధించిన వరుస రేఖాచిత్రాలు ఉన్నాయి.

వరుస గదులు, వంటశాల మధ్య ఒక శిలా మంటపం ఉంది. మంటప స్తంభాలు నాలుగూ శిల్పకళతో ఒప్పారుతున్నాయి. కాని అవి ఒకే దేవాలయానివి కావు, ఒకే కాలానికి చెందినవి కావు. అవన్నీ సుమారు తొమ్మిది వందల ఏళ్ళ కిందట చాళుక్యుల కాలంలో ఇక్కడ నిర్మించిన ఆలయాలకు చెందినవి. వాటిని 14, 15 శతాబ్దాలలో బహమనీ వంశానికి చెందిన ముస్లిం సుల్తానులు నిర్లక్ష్యం చేశారు. మూడున్నర దశాబ్దాల కింద ఇక్కడ సినీ హీరో కృష్ణంరాజుపై 'చిలకా గోరింక' అనే సినిమాను చిత్రీకరిస్తున్నప్పుడు ఈ పరిసరాల్లో పడి ఉన్న ఆలయ స్తంభాలను ఒక చోట చేర్చి మంటపం లాగా నిలబెట్టి, వాటి మధ్యలో ఆంజనేయుని విగ్రహాన్ని పెట్టి చిత్రీకరణ చేసుకున్నారట.

ఈ మంటపం నుండి ముందుకు సాగితే కుడివైపు కొండ అంచు, దాని కింద గుండం అగాధంగా కన్పిస్తాయి. ఆ కొండ అంచున కూర్చుంటే కింది నుంచి రివ్వున వస్తున్న చల్లగాలులు మన ముంగుర్లను రేపుతూ ఆహ్లాదాన్నిస్తాయి. ఈ కొండంచు వెంబడే గజమెత్తు మట్టిగడ్డ విశాలంగా కన్పిస్తుంది. ఆ మట్టిని ఏ వెయ్యేండ్ల కిందనో


మంటపం, వంటశాల


కింది నుంచి తెచ్చి ఆయా కట్టడాల నిర్మాణంలో వాడారు. ఆ మట్టిలో అనేక చారిత్రక అవశేషాలు దొరికే అవకాశాలు విశేషంగా కన్పిస్తున్నాయి. కాబట్టి, రాష్ట్ర పురావస్తు శాఖ ఇక్కడ తవ్వకాలు చేపట్టవలసి ఉంటుంది.

## సప్త గుండాలు

మంటపం ప్రాంతపు మట్టి మేట నుంచి కొండ పైకి ఎక్కడానికి కొండ అంచునే రెండు గజాల వెడల్పైన మెట్లను ఏర్పాటు చేశారు. ఒకప్పుడు వాటి మీద గుర్రాలు వేగంగా పైకి పరుగెత్తేవి. ఇప్పుడు మాత్రం ఆకతాయిలు ఆ మెట్ల రాళ్ళను చాలా వాటిని కొండ కిందికి దొర్లించి వికృతానందం పొందుతుండడంతో వాటి ఆనవాళ్ళు మాత్రమే అక్కడక్కడా మిగిలాయి.

రాతి మెట్లకు సమాంతరంగా కొండ మధ్యలో ఉత్తరం నుంచి దక్షిణం వైపుగా సాగుతున్న ఏటవాలులో ఏడు నీటి గుండాలు ఏర్పడ్డాయి. వాటిని సప్త గుండాలు/ సప్త సరస్సులు అని, ఏడు కన్యకల బావులు అని పిలుస్తున్నారు. నిజానికి అవి బావుల పరిమాణంలో కాకుండా కుంటల పరిమాణాల్లో ఉన్నాయి. చారిత్రక యుగాల్లో వాటి నుండి ఒక్క నీటి చుక్క కూడా కిందికి వృధాగా జారిపోకుండా డంగు సున్నంతో కలిపిన రాతి నిర్మాణాలు చేశారు. వర్షాకాలంలో కొండ పైనుంచి జాలువారిన నీటితో

*సప్త గుండాలు*



నిండిన గుండాలు ఎండాకాలంలో కొండ పైనున్న ప్రజలకు ఉపయోగమయ్యేలా ఉన్నాయి. ఆ గుండాలను ఆనుకునే ప్రజలు, సైనికుల నివాస స్థానాలు, ఆలయాలు ఉండేవని చెప్పడానికి నిదర్శనంగా అక్కడ వాటి పునాదులు కన్పిస్తున్నాయి. భువనగిరిలో దొరికిన శాసనాల్లో ఇదొక తీర్థక్షేత్రం అనడానికి కారణం ఈ అరుదైన అందమైన నీటి గుండాలే.

కిందికి పోతున్నాకొద్దీ ఈ నీటి గుండాల పరిమాణం, లోతు పెరుగుతూ పోయాయి. పూర్తిగా కింది వైపునున్న ఆరవ, ఏడవ గుండాలనైతే ప్రత్యేకంగా నిర్మించారు. వాటి మధ్య ఆనకట్ట కట్టారు. ఆ కట్టకు ఇరువైపులా గుండాల్లోకి దిగడానికి మెట్లు కట్టారు. మెట్లకు సమాంతరంగా నీటి మట్టాలను తెలుసుకొనే రంధ్రాలు తొలిచారు. సుమారు అడుగు ఎడంతో 60 నుంచి 100 అడుగుల లోతున్న ఈ గుండాలు ఈతకు అనువుగా ఉండేవి ఒకనాడు. ఈనాడేమో చిన్న చిన్న పెడల్ బోట్లు తిప్పడానికి అనువుగా ఉన్నాయి. కేవలం ఆనకట్టను నీరు జారిపోకుండా మరమ్మత్తు చేస్తే చాలు, మరింత ఆనందాన్ని మన సొంతం చేసుకోవచ్చు. ఈ గుండాల్లో పూస్తున్న తామరపువ్వులు, కలువ పూలు పర్యాటకుల కళ్ళకు ఇంపునిస్తున్నాయి. ఆరవ గుండం ఎడమ పక్కన బృహత్ శిలాయుగపు గుహాలయముంది - చిన్న జలపాతం ముందర. ఆ ఆలయాన్ని చేరుకోవడానికి చిన్న చిన్న మెట్లున్నాయి. ఈ గుండం ఆనకట్టపైన 6-7 శతాబ్దాలకు చెందిన 14 అంగుళాల పొడవైన ఇటుకలున్నాయి.

## చెరువులు, కుంటలు

అన్నింటి కన్నా పైనున్న గుండం నుండి ఎడమ వైపుకి సాగితే కోట పైభాగానికి చేరుకుంటాం. కుడి వైపుకి సాగితే 'చెరువు కుంట'కు చేరుకుంటాం. మూడు తంతెలుగా ఉన్న భువనగిరి కొండ మొదటి తంతె కింది పాద భాగంలో ఉన్న ఈ చెరువుకుంట చాలా అందమైనది, అరుదైనది. నిజంగానే ఒక చిన్నపాటి చెరువంత విశాలంగా ఉంది. ఎండాకాలంలో కూడా దానిలో నీళ్ళు ఎండిపోవు. పైగా అంతు తెలియనంత లోతుగా ఉంది అంటారు. ఈ చెరువు మీదివైపు భైరవ శిల్పం చెక్కి ఉంది. దాన్ని క్రీ.శ. 1369లో పద్మనాయకరాజు అనపోతానాయుడు చెక్కించాడు - భువనగిరిపై తన విజయానికి గుర్తుగా, కోట అష్ట దిగ్బంధనంలో భాగంగా. ఈ చెరువు కుంటను కూడా ఆయనే ఏర్పాటు చేయించి ఉంటాడు. చెరువు కుంట చుట్టూ అనేక రోలు గుంటలు, కుండపెంకులు కన్పిస్తున్నాయి. అవి ఒకప్పటి ప్రజల నివాసాన్ని,




కుతుబ్‌షాహీల కాలంలో మందు గుండు సామాగ్రి తయారు చేసిన కర్మాగారపు ఆనవాళ్ళను తెలియజేస్తున్నాయి. ఇప్పటికీ ఈ చెరువుకుంట వెనుకనున్న కోటగోడనానుకొని ఉన్న రాతి గుండ్లల్లో ఒకప్పుడు (16వ శతాబ్దంలో) ఇక్కడే తయారైన ఫిరంగి కూరుకుపోతూ కన్పిస్తుంది.

ఈ ఫిరంగి ఉన్న రాతి గుండ్లు మొదలుకొని భువనగిరి ఉపరితలం చుట్టూ విశాలమైన కోటగోడ పహారా చేయడానికి వీలుగా కట్టారు. ఈ గోడ కొండ అంచును పరివేష్టితమై ఉంది కాబట్టి, గోడ కింది కొండ నిటారుగా, జారుడుగా ఉంది కాబట్టి కింది నుంచి శత్రువులు ఎవరూ ఈ కొండను ఎక్కే సాహసమూ చేయలేరు. చేసినా వారిని అప్పుడే, అక్కడే ఎదుర్కొనే విధంగా గోడల్లో నుండి తుపాకులు పేల్చేందుకు, మసిలే నూనెను వారి మీద పోసేందుకు వీలుగా రంధ్రాలున్నాయి.

చెరువుకుంట దగ్గరి ఈ కోట గోడ మీది నుంచి కుడి వైపుకు చూస్తే మూడు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న తీనేమి చెరువు అనే ఓ పెద్ద చెరువు కన్పిస్తుంది. దానిని భువనగిరి పర్యాటకుల కోసం బోటింగ్ కేంద్రంగా అభివృద్ధి చేయవచ్చు. తీనేమి చెరువుకు, వరంగల్ వెళ్ళే రహదారికి మధ్య కొచ్చె గుట్టలున్నాయి. ఆ గుట్టల్లో ఒక ప్రాచీన శివాలయం బ్రహ్మాండమైన ముఖమండపంతో ఉంది. శివలింగం పానవట్టానికి 12వ శతాబ్దంలో ఒక శాసనం చెక్కబడింది. సమీపపు మరో గుట్టపై వీరభద్రాలయముంది. ఈ ఆలయాలు చాళుక్యుల కాలం వరకు జైనుల వసతులు /

ఆలయాలుగా వర్ధిల్లి కాకతీయుల కాలంలో శైవాలయాలుగా మార్చబడినట్లు తోస్తుంది. చరిత్ర, భక్తి, ట్రెక్కింగ్ మీద ఆసక్తి ఉన్న పర్యాటకుల కోసం ఈ ఆలయాలను పునరుద్ధరించాలి.

కొచ్చెగుట్టల పక్క నుంచి వెళ్తున్న వరంగల్ రహదారికి ఎడమవైపున రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్య కొంత భూమి సేకరించింది. సుమారు రెండు కిలో మీటర్ల దూరంలో ఉన్న ఆ ప్రాంతం నుండి భువనగిరి పైకి రోప్‌వే (తాళ్ళ వంతెన) నిర్మించి, రోప్‌వే బకెట్లలో పర్యాటకులను చేరవేయాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తున్నది.

రోప్‌వే నిర్మాణ స్థలానికి వెనుక/ఎడమ వైపున అమ్మకుంట అనే చెరువుంది. అది చాలా వరకు కబ్జాకు గురైంది. ఈ అమ్మకుంట, తీనేమి చెరువుల పేర్లు 8, 9 శతాబ్దాల్లో ఇక్కడ మనుగడలో ఉన్న జైన మతస్థుల ప్రాధాన్యాన్ని గుర్తు చేస్తున్నాయి. భువనగిరి పరిసరాల్లో అక్కడక్కడా శిథిల జైన విగ్రహాలు ఇప్పటికీ కన్పిస్తుండడం ఈ విషయాన్ని బలపరుస్తుంది.

## కోటగోడ అంచులు

అమ్మకుంటను చూసి కోటగోడ మీదుగా ముందుకు సాగుతూ ఉంటే కొంచెం దూరం తరువాత ఆ కోటగోడ ఉత్తరపు కొస నుంచి మనం మళ్ళీ దక్షిణం వైపుకు తిరిగే విధంగా మలుపు తీసుకుంది. ఈ మలుపు ప్రాంతం చాలా థ్రిల్లింగ్‌గా...నిజం




కోటగోడ అంచులు

చెప్పాలంటే ఒకింత భయంకరంగా, అదే సమయంలో ఆహ్లాదకరంగా, ఆసక్తికరంగా కూడా ఉంది. 550 అడుగుల ఎత్తునున్న కోట బురుజుల కింద ఉన్న భువనగిరి పట్టణంలోని హనుమాన్ వాడ అందాలను, పాములాగా వంకలు తిరుగుతూ సాగిపోతున్న రైళ్ళ సోయగాలను, మరికొన్ని కిలోమీటర్ల దూరంలో కన్పిస్తున్న యాదగిరి క్షేత్రాన్ని ఈ కోట మలుపు నుండి చూడడం మరిచిపోలేని మధురానుభూతినిస్తుంది.

## రాణుల స్నానఘట్టాలు

భువనగిరికి పడమటి వైపున్న ఈ కోట బురుజులకు, కొండ స్థలానికి మధ్యనున్న ఖాళీ స్థలంలో మరో రెండు విశాలమైన కోనేర్ల వంటి నీటి గుండాలున్నాయి. వీటిని రాణి వాసపు స్త్రీలే వాడినట్లు తెలిపే స్నానపు గద్దెలు, సమీపపు పూల వనాలు, పక్కనున్న నంది, ఆంజనేయ విగ్రహాలు తెలియజేస్తున్నాయి. మరో గుండంలో చెత్తా చెదారం పడకుండా దాని పైన పందిరి వేశారని తెలిపే పునాది రంధ్రాలు కన్పిస్తున్నాయి. ఈ గుండాల నుండి పూల వనాలకు నీటిని మోటల ద్వారా సరఫరా చేసేవారని తెలిపే ఆనవాళ్ళు కూడా కన్పిస్తున్నాయి. కనకాంబరాలు, గోరింటలు, బంతులు, తీగ మల్లెలు మొదలైన పూల చెట్లు ఇప్పుడు కూడా పుష్పించి కన్పిస్తున్నాయి – వాటి విత్తనాలు ఏటా వర్షాకాలంలో మొలకెత్తుతున్నాయి కాబట్టి.


రాణుల స్నానవాటిక

ఇక్కడున్న శివాలయాన్ని ధ్వంసం చేసి శివుడు, నంది విగ్రహాలను ఒక గుండంలో పడేశారు. వెయ్యేళ్ళ కిందటి నంది సౌందర్యం నీళ్ళలో నుండి కూడా పైకి కన్పిస్తున్నది. గుండం ఒడ్డునున్న కొండకే ఆంజనేయ విగ్రహాన్ని తొలిచారు. పద్మనాయకరాజు అనపోత నాయుడు ఆరున్నర శతాబ్దాల కింద ఈ భువనగిరిని జయించినప్పుడు కోటను అష్ట దిగ్బంధనం చేయడంలో భాగంగా చెక్కించిన ఆంజనేయ విగ్రహాల్లో ఇదొకటి.

## ఏనుగుల బావి

ఆంజనేయ విగ్రహం నుంచి ముందుకు సాగుతూ కొండ దక్షణపు చివరను చేరుకుంటున్న మార్గంలో మనకు మరో రెండు నీటి గుండాలు కన్పిస్తాయి. ఇవి కూడా విశాలమైనవే. చిట్టచివరి గుండాన్ని ఏనుగుల బావి అని పిలుస్తారు. ఈ బావి లోతు కూడా తెలియదట. లోతైన బావి కాబట్టే అందులో నీళ్ళు పచ్చగా ఉన్నాయి. కాని ఒకప్పుడు దీనిలోని నీటిని ఏనుగుల సహాయంతో శుభ్రం చేసేవారట.

భువనగిరి కొండ అగ్రభాగాన ఉన్న రాజ భవనంలోకి ఈ బావి నుండే నీటిని పైపుల ద్వారా సరఫరా చేసేవారు. రాజ భవనం కంటే కొంచెం ఎత్తైన గోడలు (ఆర్చిలు) కట్టి, వాటి మీదున్న కుళాయిలోకి ఏనుగుల ద్వారా మోటతో నీటిని నింపి, దాని నుండి పైపుల ద్వారా రాజ భవనం గోడలనానుకొని ఉన్న కుండీలలోకి,

ఏనుగుల బావి




స్నానాల గదుల్లోకి నీటిని సరఫరా చేసిన ఆధారాలు ఇప్పటికీ కన్పిస్తున్నాయి. ఈ ఏనుగుల మోట ఒక అద్భుత దృశ్యంగా కనిపిస్తుంది.

## రాజభవనం, ఫౌంటెయిన్

ఏనుగుల బావి దగ్గర నుండి చూస్తే చుట్టూ విస్తరించిన భువనగిరి పట్టణం కన్పిస్తుంది. బావి నుండి ఎడమ వైపుకు వెళ్తే ఒక విశాలమైన ఎత్తైన వేదిక కన్పిస్తుంది. అది సుమారుగా చదరంగా ఉంది. దాన్ని ఎక్కడానికి ఉత్తరం నుండి, దక్షిణం నుండి ఆరేసి మెట్లున్నాయి. రాజ భవనంలోకి మెట్లెక్కగానే మనల్ని అమితంగా ఆకర్షించేది దీర్ఘ చతురస్రాకారంలో ఉన్న జల కుండం. 4 గజాల వెడల్పు, 8 గజాల పొడవు సుమారు గజంనర లోతుతో నిర్మించిన ఈ కుండం 4 అంచులను నాలుగే రాళ్ళతో కట్టడం ఆశ్చర్యం కలిగిస్తుంది. 24 అడుగుల పొడవైన ఏకశిలా రాళ్ళను ఎలా అంత నునుపుగా, అందంగా మలిచారో మనకర్థం కాదు. ఈ జలకుండం కుతుబ్షాహీల కాలంలో ఫౌంటెయిన్‌గా ఉండి ఉంటుంది. గుట్ట కింది నుంచి వచ్చే పిల్ల గాలులు ఈ ఫౌంటెయిన్ నీటి బిందువులను కలుపుకొని వచ్చి ఇచ్చే చల్లదనాన్ని ఆనాటి రాజులు ఇక్కడ ఆరుబయట కూర్చుని హాయిగా ఆస్వాదించేవారన్నమాట. ఈ కుండం దగ్గరి నుంచి చూస్తే భువనగిరి పట్టణ అందాలన్నీ కనిపిస్తాయి.

ఈ ఫౌంటెయిన్ రాజభవనం పశ్చిమపు ఆవరణలో ఉంది. దీని తరువాత తూర్పు వైపు మూడు ఆవరణలు ఒక్కొక్కటి మూడేసి విశాలమైన గదులతో నిర్మించబడ్డాయి. ఒకప్పుడు పడమటి ఆవరణలో కూడా మూడు గదులున్నట్లు భావిస్తే ఈ భవనంలో మొత్తం పన్నెండు గదులుండేవన్నమాట. ఇస్లామిక్ వాస్తులో ఇలాంటి నిర్మాణాన్ని బారాదరి అంటారు (బారా=12). బారాదరి సాధారణంగా కోట శిఖరాగ్ర స్థానంలోనే ఉంటుంది. ఇక్కడ కూడా అలాగే ఉంది.

రాజభవనం
*(బారాదరి)*






బారాదరి కింద

## నిర్మాణ వైచిత్ర్యం

పడమటి ఆవరణ తరువాతి ఆవరణ మొదలుకొని తూర్పు ఆవరణ వరకు ప్రతి గది గోడ పునాది స్థలంలో మూడు గజాల పొడవు, గజం వెడల్పు, గజం లోతుతో ఉన్న భూగర్భ కుండీలు ఉన్నాయి. అంటే ప్రతి గదిలోనూ మంచినీటి వసతి ఉండేదన్నమాట. ఇలాంటి కుండీలలోకి ఏనుగుల బావి నుండి పైపుల కనెక్షన్ ఉంది. రాజభవనం ఈశాన్యం వైపు గదిలో కుండీలకు నీరు బయటకు వెళ్ళే మార్గాలు కూడా ఉన్నాయి. కాబట్టి అవి మగురుదొడ్లు అయ్యుంటాయి. ఈ కుండీలన్నింటి మీద వేసిన రాతి పైకప్పులు శిల్పకళా శోభితంగా ఉన్నాయి.

బారాదరి పడమటి ఆవరణ నుండి తూర్పు వైపు ఆవరణ వైపు వెళ్తున్నాకొద్దీ నిర్మాణాలు, వాటి వైచిత్ర్యం పెరుగుతూ పోయింది. రెండవ ఆవరణలో రాజసం ఉట్టిపడేలా రెండు వైపులా రెండేసి పొడవాటి స్తంభాలున్నాయి. ఆ స్తంభాలను ఆనుకొని ఉత్తరం వైపు, దక్షిణం వైపు ఉన్న గదుల మీద 12 గజాల పొడవైన (ఒకే) కర్రతో చేసిన దూలాలున్నాయి– ఇప్పటికీ... అంటే అయిదారు శతాబ్దాలు గడిచిన తరువాత కూడా.

## అలంకరణలు


అలంకరణ

బారాదరి పడమటి ఆవరణలో గోడల కింది నుంచి పై వరకు డంగు సున్నంతో చేసిన అలంకరణలుండగా తూర్పు వైపు ఉన్న రెండు ఆవరణల్లోని ఆరు గదుల గోడలు అన్నీ గూడులతో అలంకరించబడినవి. ఈ అలంకారిక గూడులు ఒక్కొక్కటి సూక్ష్మ బారాదరివలె ఉన్నాయని 1925-26 నాటి నిజాం రాష్ట్ర పురావస్తు శాఖ వార్షిక నివేదికలో పేర్కొన్నారు. అరంగుళం మందమున్న చెక్కలను అరడుగు, అడుగు పరిమాణాల్లో గూడులుగా చేసి, వాటి పైన రెండు మిల్లీ మీటర్ల మందంతో డంగు సున్నం పూసి అనేక అలంకరణలను రూపొందించడం అద్భుతంగా కన్పిస్తుంది. మెత్తటి దుబ్బ/ఒండ్రు మట్టిని సున్నంతో కలిపి, అందులో కోడిగుడ్ల సొన పోసి తయారు చేసిన మిశ్రమంతో ఆ గూడులకు పూత పూయడం వల్ల అవి అత్యంత నునుపుగా, పోత పోసినట్లుగా అందంగా కన్పిస్తున్నాయి. ఆ గూళ్ళకు పసుపు రంగు పూయడం వల్ల వాటి అందం మరింత ఇనుమడించింది. వాటి అందాన్ని చూసి ఓర్వలేని జులాయిలు వాటిని రాళ్ళతో కొట్టడం, వాటి మీద తమ పేర్లు, ప్రియతముల పేర్లు బొగ్గుతో రాస్తుండడం వల్ల ఆ అందమైన గూళ్ళన్నీ చెదిరిపోతున్నాయి.


బారాదరి ముందర ఫిరంగి


బారాదరి లోపలున్నటువంటి గూడులే భవనం పైన చుట్టూరా ఒక్కో యూనిట్‌లో 12 చొప్పున ఉండేవి. వాటనీ చాలా వరకు ధ్వంసం చేశారు. ఈ రాజభవనం రెండు అంతస్థుల్లో ఉంది. ఈశాన్యం, ఆగ్నేయపు గదుల నుండి పై అంతస్థుకు, భవనం కింద ఉన్న భూగర్భ అంతస్థుకు మెట్లున్నాయి. భవనం పైకి ఎక్కినప్పుడు మనకు భువనగిరి మీదనే కాదు, సకల భువన భాండం మీద అనుభూతి కూడా కలుగుతుంది. అందుక్కారణం ఎత్తు ఒకటి కాగా, ఈదర గాలి మరొకటి.

భవనపు తూర్పు ఆవరణలోని మధ్య గది చాలా అందమైనది. రాజుకు విశ్రాంతికై కేటాయించినదై ఉంటుంది. ఆ గది ముందు (తూర్పు) భాగంలో అర్థ చంద్రాకారంలో ఒక బాల్కనీ ఉంది. బహుశా కుతుబ్షాహీ సుల్తాన్ (రాజు) బేదావాది సైనికాధికారి సైనికులకు ఆజ్ఞలు ఇవ్వడానికి గానీ, ప్రజలకు ఝరోకా దర్శనమిచ్చి వారి సమస్యలు వినడానికి గాని ఈ బాల్కనీ ఉపయోగపడి ఉంటుంది.

భవనం కింద (అండర్ గ్రౌండ్‌లో) ఉన్న ఆర్చి గదులు అశ్వశాలలుగా, సైనిక గృహాలుగా ఉపయోగపడి ఉంటాయి. అవి చూడముచ్చటగా ఉన్నాయి. ఈ భవనం రెండు అంతస్థుల్లో ఉంది. ఈశాన్యం, ఆగ్నేయపు గదుల నుండి పై అంతస్థుకు, భవనం కింద ఉన్న అంతస్థుకు మెట్లున్నాయి. ఒకప్పుడు ఈ భవనం నలుమూలలా నాలుగు గద్దెలపై ఫిరంగులుండేవట. ఇప్పుడు మాత్రం ఆగ్నేయం వైపున్న గద్దె మీద మాత్రమే ఒక ఫిరంగి ఉంది. దీని కింద వైపున కూడా ఒక నీటి గుండం ఉంది. ఇప్పుడు ఈ భవనం చుట్టుపక్కల టెలీఫోన్ డిపార్ట్‌మెంటువారు మరిన్ని నిర్మాణాలు కట్టారు. అందులో దక్షిణం వైపున్న బిల్డింగ్‌ను గెస్ట్‌హౌజ్‌గా, రెస్టారెంట్‌గా వాడుకోవచ్చు.

## పరిసర కట్టడాలు

భువనగిరి కింది భాగంలో తూర్పు వైపున ఒకప్పుడు ప్రాచీన పట్టణముండేది. ఇది రెండు కోటగోడల మధ్య ఉండేది. ఈ రెండు కోటగోడలూ మట్టితో కట్టినవే కాని పటిష్టంగానే నిర్మించినవి అనడానికి నిదర్శనంగా మిగిలి ఉన్న ఎత్తైన గోడలు, వాటి చుట్టూ లోతైన కందకాలు కన్పిస్తున్నాయి. ఒక కోటగోడ పూర్తిగా ధ్వంసం కాగా మరొక కోటగోడ మాత్రం ఇప్పటికీ శిథిలమాత్రంగానైనా మిగిలి ఉంది. ఈ కోటగోడల్లో ఇప్పుడు చూడదగినవి ఒక్క ఆంజనేయ స్వామి గుడి, ఇటీవల కట్టిన మరో అమ్మవారి గుడి మాత్రమే. ఆంజనేయ స్వామి గుడి 50 ఏళ్ళ కిందట పునర్మించబడింది. ఈ గుడికి ఇరు పక్కలా రెండు నీటి గుండాలున్నాయి. వాటినానుకొని ఉన్న మట్టి గోడల్లో అనేక శిథిల శిల్పాలు, ఆలయ స్తంభాల ముక్కలు




ఉన్నాయి. శాసనాల్లో ప్రస్తావించబడిన భీమనారాయణస్వామి గుడి, సోమేశ్వరాలయం భువనగిరి పట్టణంలో ఉన్నాయి.

ఆంజనేయ స్వామి గుడి నుండి ఉత్తరం వైపుకు సాగితే మామ్మాయి గుడి వస్తుంది. దాని ముందు వైపు ఇటీవల కట్టిన మల్లన్న గుడి ఉంది. దానికి ముందు భాగంలో చాళుక్యుల కాలపు ఆలయ శిల్పకళా ఖండం ఒకటి పడి ఉంది. ఇలాంటివి ఈ ప్రాంతంలో మరికొన్ని ఉన్నాయి. వర్షాకాలంలో భువనగిరి పై నుంచి దూకే సన్నని జలపాతాలను మల్లన్న గుడి ముందరి మంటపం నుంచి చూడవచ్చు. మల్లన్న గుడికి వాయువ్య దిశలో ఒక రాక్షస గుడి (కెయిరను) ఉంది. మల్లన్న గుడికి తూర్పు వైపున అల్లంత దూరంలో ఒక ముస్లిం కట్టడం ఉంది. దాన్ని ఈ మధ్యే మసీదుగా మార్చారు.

ఇంకా తూర్పు వైపు రహదారి దిశగా సాగితే పంట పొలాల మధ్యలో ఒక దర్గా, దాని వెనుక ఒక కోనేరు ఉన్నాయి. నిజానికి ఈ దర్గా ఒకప్పుడు భువనేశ్వరాలయం. స్థానిక కథనం ప్రకారం భోనయ్య అనే గొల్ల కులస్థుడు రాజుకి ఈ గుట్టను కోట కట్టడానికి అనువైన స్థలంగా చూపి, అందుకు సహకరించి, ప్రతిఫలంగా ఈ కోటకు తన పేరు (భోనగిరి) పెట్టుమని, తన పేరున భోనేశ్వరాలయం కట్టించుమని అన్నాడట. ఈ కథలో వాస్తవమున్నప్పటికీ, లేనప్పటికీ ఆలయం మాత్రం నిజం. ఇక్కటి ఆలయంలోని నంది విగ్రహాన్ని పోలీస్ యాక్షన్‌కు (1948కు) ముందు హైదరాబాదులోని పబ్లిక్ గార్డెన్స్‌లో ఉన్న మ్యూజియానికి తరలించారట.

## పర్యాటక అవకాశాలు

భువనగిరి రాష్ట్ర రాజధానికి కేవలం 45 కిలోమీటర్ల దూరంలో, అదీ రహదారి మీద ఉంది కాబట్టి ఇక్కడ పర్యాటకం అభివృద్ధి చెందే అవకాశం ఎక్కువగా ఉంది. ఇది సాహస పర్యటనతో పాటు చారిత్రక పర్యటనకు, ఎకోటూరిజానికి కూడా అనుకూలంగా ఉంది. దీని చుట్టుపక్కల కేవలం 10 కిలోమీటర్ల పరిధిలో ప్రసిద్ధిగాంచిన పర్యాటక కేంద్రాలు అనేకం ఉన్నాయి. వాటిల్లో భారతదేశపు ప్రసిద్ధ క్షేత్రాల నిలయమైన సురేంద్రపురి 7 కిలో మీటర్లు, యాదగిరి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. కొలనుపాక జైన దేవాలయాలు, పెంబర్తి ఇత్తడి హస్తకళా కేంద్రం 25 కిలోమీటర్ల దూరాల్లో ఉన్నాయి.

భువనగిరి చుట్టుపక్కల్లో కొచ్చె గుట్టల్లో ఉన్న దేవాలయాలు, ఏనెలు అనే అరుదైన గుట్టలు, ఒక గుట్టపైనున్న గుహలో ఆదిమానవులు వేసిన చిత్రాలు, పెద్ద మర్రి చెట్టు, నాలుగు చెరువులు మొదలైనవి భువనగిరి పర్యాటక కేంద్ర ప్రాధాన్యతను పెంచుతాయి. ప్రస్తుతం భువనగిరిని దర్శించే పర్యాటకులకు భువనగిరి సమీపంలోని రహదారి పైనున్న రివెరా హోటల్‌లో తిండి, వసతి సదుపాయాలున్నాయి.

## అభివృద్ధి ప్రణాళికలు

పై నేపథ్యంలో భువనగిరిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి క్రింద పేర్కొన్న ప్రణాళికలను పరిశీలనలోకి తీసుకోవచ్చు.

1. భువనగిరి పైనున్న సప్తగుండాల్లోని మొదటి రెండు గుండాలను (ప్రవేశ మార్గం దగ్గరున్న వాటిని), చెరువుకుంటను పునరుద్ధరించి వాటిల్లో చిన్న పెడల్ బోట్లను, సీత్రూ వాకింగ్ బాల్స్‌ను ఏర్పాటు చేయాలి. పైనుండి కింద వరకు వరుసగా ఉన్న సప్తగుండాలలో ఫౌంటెయిన్‌లు ఏర్పాటుచేయాలి.
2. అమ్మకుంటను, తీనేమి చెరువును బోటింగ్ పాయింట్లుగా అభివృద్ధి చేయాలి.
3. భువనగిరి పైనున్న చెరువుకుంట దగ్గరికి రోప్‌వే నిర్మించి, అక్కడి నుండి కోటగోడ వెంట బురుజులు, నీటి గుండాలను చూస్తూ రాజభవనం చుట్టూ తిరిగేలా వాకింగ్ ఎస్కలేటర్ లేదా సీ త్రూ (పారదర్శక) గాజు వంతెనను ఏర్పాటు చేయాలి.
4. గుట్ట కిందున్న ఆంజనేయస్వామి గుడికి ఉత్తరాన ఉన్న నీటి గుండాన్ని శుభ్రం చేసి, దాని వెనుక ఉన్న స్క్రీన్ ఆకారంలో ఉన్న బండకు సౌండ్ అండ్ లైట్ షో ఏర్పాటు చేయాలి. ఆ గుండంలోకి పైనుండి దూకే జలపాతం కింది వైపుకు కూడా జలపాతంగా జారుతుంది కాబట్టి ఆ గుండంలోని నీటినే రొటేట్ చేస్తూ

ఎప్పుడూ కనిపించే జలపాతం లాగా చేసి, దాని పైనుండి కొండపైనున్న రాజభవనం దగ్గరకు చేరుకునేలా ఎస్కలేటర్ ఏర్పాటు చేయాలి.

5. సప్తగుండాలు, రాణి గుండాలకు పక్కనున్న మట్టి మేటలపై ప్రాచీన కాలపు పూల వనాలను పెంచాలి. నిజాం కాలపు తమలపాకుల తోటలను పునరుద్ధరించాలి.
6. భువనగిరి చుట్టూ పడిపోయిన ఫిరంగులను, నల్గొండ పోలీస్ స్టేషన్ ముందు పెట్టిన భువనగిరి ఫిరంగులను ఒక చోటకు చేర్చి ఈ కోట ప్రాంగణంలో ప్రదర్శనకు పెట్టాలి.
7. భువనగిరి పైనున్న మట్టి మేటల్లో, పీనుగుల దిబ్బలో, కొండ కిందున్న కోటగోడల్లో, కందకాల్లో పురావస్తుశాఖ తవ్వకాలు చేపట్టి, చారిత్రక అవశేషాలను వెలికి తీసి సైట్ మ్యూజియంలో పెట్టాలి.
8. కొచ్చె గుట్టల్లో ఉన్న ఆలయాల వద్దకు ట్రెక్కింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేయాలి. ఏనె గుట్టల్లో కూడా అడ్వెంచర్ టూర్లను, పక్కనే ఉన్న పాండవుల గుహలను, రెండెకరాల వైశాల్యంలో విస్తరించిన మర్రి చెట్టును ఎకో పర్యాటకంగా అభివృద్ధి చేయాలి.
9. వెయేళ్ళ కిందటి సోమేశ్వరాలయాన్ని, భోనేశ్వరాలయాన్ని పునరుద్ధరించాలి.
10. భువనగిరి కొండ ఉత్తర పాదంలో ఉన్న అమ్మకుంట దగ్గర లేక్‌వ్యూ గెస్ట్‌హౌజ్‌లు, రెస్టారెంట్స్ కట్టాలి. ఇవి రోప్‌వే కేంద్రానికి కూడా దగ్గరగా ఉంటాయి.
11. జాతీయ రహదారి నుండి దర్గా మీదుగా భువనగిరి వరకు, ఆ తరువాత భువనగిరి చుట్టూ ఇరువైపులా చెట్లతో అప్రోచ్ రోడ్డు వేయాలి.



వర్షాకాలంలో భువనగిరిపై జలపాతాలు

# 3

# శాసనాలు

# BHUVANAGIRI INSCRIPTIONS - No. 1
## (Provenance not known)

*Western Chalukya*
*Tribhuvanamalla*
*C.V.36, Khara, Vaisakha su. 15. Tuesday, lunar eclipse (A.D.1111).*

Partly illegible. It seems toregister the gift of a Nandadiviga (perpetual lamp) to the god Somesvaradeva by Lakshmideva, the dandanayaka of Bhuvanagiri and perhaps the Karanams of place. It is worth nothing that the forts were governed by Dandanayakas in this period. Capitals like Kollipaka were under Mahamandalesvaras.

### TEXT

### FIRST SIDE

1. స్వస్తి సమస్త భువనాశ్రయ శ్రీ
2. పృథ్వీవల్లభ మహారాజాధి రాజ
3. పరమేశ్వర పరమ భట్టారక స
4. త్యాశ్రయ కుళ తిళక చాళుక్యా
5. భరణ శ్రీ మత్రిభువనమల్లదే
6. వర విజయరాజ్య ముత్తరోత్త
7. రాభివృద్ధి ప్రవర్ధ మాన మాచం
8. ద్రాక్క తారం జయన్తిపురదనె
9. లవీడినోళ్ సుఖసంకధా వి
10. నోదదిం రాజ్యంగెయ్యుత్త
11. మిరె శ్రీ మచ్చాళుక్య విక్ర

12. మ వర్ష దకె నెయ ఖ
13. ర సంవత్సరద వైసాఖ శుద్ధ పూ
14. ణ్ణిమె మంగళ వారదందు సోమగ్ర
15. హణ తిథినిమిత్తదిం శ్రీమద్భువ
16. నగిరియదణ్డనాయకం లక్ష్మీదేవ
17. య--- కరణగళప్ప శ్రీ సో
18. మేశ్వర దేవర నందాదివెగె - --
19. పో ------
20. -------
21. -------
22. -------
23. రాపూర్వ్వక మాచంద్రార్క్క తా
24. రం నడివంతాగి కొట్టు రధర్మ్మ
25. నడె వధికారి గళప్పదె ప్ర
26. తిపాళిసిదవరిగె వారణా
27. సియలు కొడుకొళగు మం
28. పొంన్నలు కట్టిసి కోటి కవిలె
29. యం కోటి బ్రాహ్మణరిగె కో
30. ట్ట పుణ్య మీధమ్మమం కెడిసి
31. దవర పాతక @@



# BHUVANAGIRI INSCRIPTIONS - No. 2
## (On the entrance gate of the fort near Peenugula diba)

*Western Chalukya*
*[Tribhuvanamalla]*
*C.V.48, Sobhakrit, Vaisakha .......... [A.D.1123]*

Fragmentary. Details missing.

### TEXT

### FIRST SIDE

1. --- శ్రీమచ్చాళుక్య వి
2. క్రమ వర్ష ద ళల నెయ
3. శోభకృత్సంవత్సరద
4. వైశాఖ శుద్ధ పక్ష ద

--------

### SECOND SIDE

1. దత్తం పర ---
2. సున్ద రాః ---
3. ప్రాణిమి ---
4. క్రిమిః ---

# BHUVANAGIRI INSCRIPTIONS - No. 3
## (On a stone near the gate of the fort)

*Western Chalukya*
*Tribhuvanamalla*
*C.V.48, Sobhakrit, Vaisakha su.3, Akshatritiya,*
*Adityavara [A.D.1123]*

It records the gift of some des from the oil-millers for the god Somesvaradeva of Bhuvanagiri tirtha, by Sarvadhyaksha - dandanayaka Kesiyarasar, the sumkha - sahana veggada, Deharadadhishthayaka and (Jodhara dadhishthayaka?)

### TEXT

### FIRST SIDE

1. స్వస్తి శ్రీమత్త్రిభువన మల్లదే
2. వర దేహార దధిష్ఠాయక (సు)
3. (ఖ) సాహణవెగ్గడ (జోధర)
4. ధిష్ఠాయకం సర్వా ధ్యక్ష ద
5. ణ్డనాయక కేసియర
6. సర్ శ్రీమచ్చాళుక్య వి
7. క్రమవర్ష దళ౮ నెయ
8. శోభ కృతం వత్సరద
9. వైశాఖ శుద్ధ పక్షద
10. క్షత్రితీయ యు ఆది
11. త్యవార దందు భువనగిరి

12. యతీర్థ దిం శ్రీ సోమేశ్వ
13. రదేవగ్గ్ అల్లియ పు
14. రద తెల్లి గర గాణంగళొ –
15. న్దు గాణం (బలి – వు) ళియె యొ –
16. లాదగాణం (గళ్గెనగా ణక్కె)
17. ద్రమ్మవగె యోగె (ః) రా
18. యమం తెఱు ః బదెల్ల
19. మెలె (స)మం ః స
20. వ్వ బాధా పరిహార్ణమా
21. గెధారా పూర్వ్వకంమా
22. డి కొట్ట రీధ మ్మ (క్క–)
23. ప్రతికూళ రాదరప్పు –
24. దె బా ణదుశి యల్లిసాసి
25. రకవిలెగళం బ్రాహ్మణరు
26. మనళిదపా ప (వగ్గ రబబ)
27. స్వదత్తాం పరదత్తాం వాయో
28. హరేత వసుంధరాంష్షి
29. వ్వ ష సహస్రాణి విష్ఠా
30. యాంజాయతే కృమిః

# BHUVANAGIRI INSCRIPTIONS - No. 4
## (On the door jamb of the fort near the Peenugula dibba)

*Western Chalukya*
*Tribhuvanamalla*
*[C.V.50] Krodhana*

Fragmentary. Introduces certain Mahamandalesvara, who bears a string of titles. Details missing.

## TEXT

## BROKEN SLAB

1. – – స్తభువనాశ్రయ శ్రీమ–
2. – మహారాజాధి రాజ–
3. – – శ్వర పరమభట్టార
4. క సత్యాశ్రయ కుళ తిళకం
5. చాళుక్యాభరణ శ్రీ మత్రిభువ
6. నమల్ల దేవర విజయ రాజ్య
7. – – వ్రిద్ధి ప్రవర్ద్ధమాన
8. – – తారం బరం పలు–
9. – – ల్యాణద నెలెవీ–
10. – – ళ సంక థావినో–
11. – – జ్యంగె యుత్త
12. – – ద పద్మోపజీవి స –
13. – – పంచ మహాశ –
14. – – మణ్డళేశ్వరం –
15. – – హనమహే –

16. – – రురాయకద –
17. – – రో హ క భ గ –
18. – – కజనచారు –
19. – – జన మనో రం –
20. – – ద భంజనం –
21. – – హేత్పాతం బిరుద
22. – – గిరివజ్ర
23. – – క వీరా –
24. – – ణ్డళిక బన్దికా
25. – – యంకకాటం కృ –
26. – – సింగన కై సురి –
27. – – న దిశాపట్టం –
28. – – క లలాట ప –
29. – – ణ్డళిక బమ్మ –
30. – – రకక్క సం శ్రీమతి
31. – – దేవపదకమళ –
32. – – హాయసిగం –
33. – – ప్రశస్తి సహితం –
34. – – మణ్డళేశ్వరం సే –
35. – – చ్చా ళుక్య విక్ర
36. – – తైనెమ క్రోధన –
37. – – భాద్రపద –
38. – – దివారదందినా –
39. – – ణపవ్వ నిమి

# BHUVANAGIRI INSCRIPTIONS - No. 5
## (On a slabe set up in front of the Masjid)

*Western Chalukya*
*Tribhuvanamalla*

Fragmentary. It seems to record some gift to the god Bhimanarayana of Bhuvanagiri by Soddalayya dandanayaka, the officer in-charge of Bhuvanagiri (fort) of some drammad out of the herjjumka. From the eulogy of Bhimadandanayaka in the beginning, it seems that the god Bhimanarayana was installed by him.

## TEXT

### FIRST SIDE

--- --- --- ---

--- --- --- ---

1. --- శ్రీ మత్త్రిభు -
2. నమల్ల దేవర విజయ రాజ్య ముత్తరోత్తరా
3. భివృద్ధి ప్రవర్ధ మానమాచంద్రాక్క తారం
4. సలుత్తుమిరె తత్పాద పద్మోపజీవి భీ
5. మ దణ్డాధిప నా మహానుభావన ప్రతా
6. ప మెనైనె బబ బెసనం చాళుక్యరామం బె
7. సె సలతిబళం భీమదణ్డాధిపం రక్క
8. (సె) నొవుద్వృత్తరం నుణ్ణనెనొ (-) పనెన్దెం
9. (వ) కాళింగరాయం బిసిస (వటం) మ
10. ళవేశం పూగలెడెవలెడెయం గూజ్జ రం గూడు

11. రాణ్డం కుసిదం వేంగీశనళ్ళాడిదనతి భ
12. యదిం చక్రకూటాధినాథ ॥ జనవె (-ం)
13. క తె వేళ్ప్ప ధాత్రీపురమం సుట్టం గడం
14. మంత్రిణేత్రన భాళా పి కవహిభా -
15. దు డిటం నొదణ్నరయ త్రిణేత్రన భా(దా)

## SECOND SIDE

--- --- --- ---

--- --- --- ---

1. వష ౯ (దందు) క్రోధనాబ్దదం దుత్తరాయణ సంక్రమణ
2. దందు మహాప్రధానం భువనగిరియ రధికారి శొడ్డ
3. ళయ్య దండనాయక భ్రీ౯ మనారాయణ తేవరి
4. గె హెజ్జు౯ం క దల్లి (తింగట్టెంగెరెర పవరె) ద్రమ్మ
5. వాగె ధారాపూర్వ్వ౯కం మాడికొట్ట రిదంనడ
6. సి దవర్గ్గ౯ క్షయ పుణ్య మిక్కుర్ ॥

## THIRD SIDE

1. ------
2. --- పరదత్తాం వాయో
3. --- సహస్రా -
4. ---: ॥ వింద్యాధి
5. --- ట రశాయి
6. --- వభోగ --
7. --- గాడె రాంభ -
8. --- నరకం ---
9. --- రామ ---
10. --- సేతు ---
11. --- భవద్భిః స -- తా -
12. --- భూయో భూయో -
13. --- జాః పరమ -

14. --- దపేత మన
15. --- పాలయన్తి ---
16. --- భ్యో ---
17. --- మూర్ధ్ని
18. --- విః శాల కుం ---
19. --- డ్డాహళ -
20. --- నళః జీవ్యా -
21. --- శ్రిభి ---

------

------

------





పీనుగుల దర్వాజ దగ్గరి శాసనాలు

# BHUVANAGIRI INSCRIPTIONS - No. 6
# (On the broken stone near the well behind the Khaji's house)

*Western Chalukya*
*Pratapachakravarti Jagadekamalla*
*Regnal year 9, Kshaya, Vaisakha, su.3, Akshatritiya*
*[A.D.1146, April 15 Monday]*

Fragmentary. The inscription refers itself to the prosperous reign of the king Chalukya Pratapachakravarti Jagadekamalla, ruling from [Kalya]na. His *senadhipati* who is said to be governing Bhuvanagiri seems to have made the gift of 4 *chinnas* out of Herjjumka and 2 *drammas* out of *Vaddaravula-sumka* for every month and some land of 1 *mattar* of *gadde* and 50 *mattars* of *karamba* for the worship and offerings of the god (name missing) and the *pujaris*.

## TEXT

## FIRST SIDE

1. రాజపరమేశ్వర పరమ –
2. ట్టారక సత్యాశ్రయ కుళతిళకం ---
3. కం చాళుక్యాభరణం శ్రీమ
4. జ్జగదేకమల్ల దేవర విజయ
5. రాజ్య ముత్తరోత్తరాభివృ
6. ద్ధి ప్రవర్ధ్ధమాన –
7. మా చంద్రార్క్క తారం
8. కళ్యాణపురద నెలె వీడినోళ్ –

9. సుఖ సంకథావినో (ద) దింరా -
10. - గెయ్యుత్తమిరె శ్రీమ -
11. - - ళుక్య ప్రతాప చక్రవర్తి
12. - గదేకమల్ల దేవర్ష ర్ద
13. క్షయ సంవత్సరద వైశా -
14. శుద్ధ పక్షద అక్షత్రితీ
15. యం సోమవార దందు శ్రీమ
16. హాప్రధానెనస్తః (పుర-)
17. (గ ద --- )
18. శ్రీ కరణం - మహాసంధి
19. విగ్రహి ---
20. సేనాధిపతి హడపవ ---
21. నాయకం బమ్మదేవర ---
22. యోళె నడెవ భువనగిరి

## SECOND SIDE

--- --- --- ---

--- --- --- ---

1. - డెవం డంధాక్షత పుట్పిదూ
2. పదీప నివేద్యక్కం పూజారి ద -
3. యన గ్రా సక్కం హెజ్జ ంక
4. దల్లి తింగ ళ్దింగళింగె నాల్కు -
5. నాలుకు చింనముమం వడ్డరా
6. వుళ సుంక తల్లి తింగళ్దింగ
7. ళింగె ద్రమ్మ బివరాణ న కాల్వెయ -
8. ల్లి గద్దె మత్తం కోమటి గుబ్బలియ
9. స్థళదల్లి పాశ్వ పణ్డితర కెయ్యకెల
10. భాగదల్లి కరంబ మత్తరు ం
11. ఇంతి నితుమం ధారాపూవ్వక మా
12. డి కొట్ట రీధమ్మ మం నడ యిసిద
13. వ గ్గ క్షయ పుణ్య (వ) క్కు విధనళి
14. దవరు రౌరపక్కి ళివర్ ॥

# BHUVANAGIRI INSCRIPTIONS - No. 7

*శాసన కాలము క్రీ.శ. 1378*

అనపోతానాయడు ముసునూరి కాపయ నాయకుని భీమవరము యుద్ధమున సంహరించిన పిదప ఓరుగల్లు రాజ్యమును పద్మనాయక రాజ్యంతర్భాగముగా గ్రహించి అటు పిమ్మట భువనగిరి దుర్గమును సాధించి అచటి గండి సమీపమందీ శాసనము వేయించెను. అది అసంపూర్తి శాసనము. ఈ శాసనమున అనపోతానాయని బిరుదములు పేర్కొనబడినవి. శాసనము శక సంవత్సరము 1300 కాళయుక్తి కార్తీక మాసమున వేయింపబడినది.

## శాసనము - మూలము

శ్రీ గణేశాయనమః స్వస్తిశ్రీ మన్మహా మండలేశ్వర ఆంధ్రదేశాధీశ్వర గజదళ విఫాళ, రాయగాయ గోపాళ పంచ పాండ్య దళ విభాళ ప్రతి గండ భైరవ భుజబల భీమ ఖడ్గ నారాయణ కాకతి రాజ్య స్థాపనాచార్య అష్ట దిక్కు రాయ మనో భయంకర రేచర్ల వంశోద్భవ వర్య దాచినాయని సింగమ నాయని వరసుతుండు సోమకుల పరశురామ విభాళ అప్రతిహత ప్రతాపుండైన అనపోతానాయనింగారు సకల భూవలయమును పాలిస్తూ శక వర్షంబులు 1300 అగు కాళయుక్తి సంవత్సర కార్తీక మాసమున .............. శ్రీశ్రీశ్రీ.

ఆధారం : బి.ఎస్.శాస్త్రి - *రేచర్ల పద్మనాయకుల చరిత్ర - శాసనాలు*

# BHUVANAGIRI INSCRIPTIONS - No. 8
## (On a stone near the Khaji's house)

*Velama*
*Sirigayanayaka*

Fragmentary. It begins with the mention of Anavota and his son Simgamanayaka who bears the titles Bhujabala Bhima, Somakula Parasurama and Khadganarayana (incomplete)

## TEXT

1. విశోభమాన మసూత సాభూపతిమన్న (వో ---- దొపతిమ ---)
2. ని సర్వ్వ లోకః । ద్వషన్మహాభృత్కుల పక్ష (------)
3. మరరుధిరా పారసిక్తావనీకం । యం (------)
4. ంద్రమసేవ దుగ్ధజలదన్నే త్రోత్సవం కువ్వ తా (--- నానాకం -)
5. సింగమనాయకేన నితరామాభాతియ (--- రాన్నృహూన్ ---)
6. ఇష్ట్వాయజ్ఞపతిం సమగ్ర విభవైయో దేవ (--- జితసులరివుకు ---)
7. లో భుజబలభీమ సోమకుల పరశురామ గజదళ (విభాళ) ఖడ్గనారాయణ

# BHUVANAGIRI INSCRIPTIONS - No. 9
## (On the gate near Peenugula dibba)

Kannada
Fragmentary.
Mentions certain Bachiraja and a gift (of land).

### TEXT

### FIRST SIDE

------------

1. బళియ జొన్నగో ---
2. (-యం) ధారాపూర్వ్వ కం
3. (---) త్రిభోగాభ్యంత్తర సి
4. (ద్ధి)యిం బిట్టు కొట్ట -
5. - ర్థ్ద దె బాచిరాజం
6. --- ప్రభ - థ అష్టభోగ
7. గ తేజస్వామ్యమ
8. --- మ ఆళ కెయ -
9. వగ్గె పడెదు కొట్ట
10. సామాన్యోయం ధ
11. -- తు న్నృ పాణాం
12. కాలే కాలే పాలనీ -
13. - వద్భిః సర్వ్వా నే
14. తా భావినః పార్థ్ధి
15. -- భూయో భూ
16. యో యాచతే రామచ
17. ంద్రః ॥

# KOLANUPAKA INSCRIPTION
## (On stone pillar unearthed)

*Western Chalukya*
*Tribhuvanamalladeva*
*C.V.[3] 1; Vyaya, Vaisakha su. 3. Aksha-tritiya*
*[A.D.1105, April 6]*

The record introduces the prince Jagaddeva who is said to have been the son of Udayaditya and grandson of Gondala of the Paramara line in which great kings like Sir Harsha, Munja, Sindala, Bhojadeva and others were born. Then it refers to the Chalukya king Tribhuvanamalla alias Chalukya Rama and Vikranta-chakresvara, who, out of affection, brought Jagaddeva the prince of Dhara, and, treating him like his son, bestowed on him part of the Kuntala country. Jagaddeva is stated to have conquered the kings of Vegi, Dravila, Chakrakuta, Mahira and Ballala, of which the conquest of the last king is described in a separate verse.

Such Jaggaddeva residing in his own capital Kollipaka, it states, granted the village Goshttipalu in Alete-Kampana with all immunities as *Devabhoga* to the god Somesvara and the attached *matha* built by Bammadeva-nayaka son of Dhakkananayaka, at the king's fort Bhuvanagiri on the occasion of Akshaya-tritiya. The gift was intended for the *amga-ramga-bhogas* of the god Somesvara and for feeding (the ascetics and students) in the *matha*. Some other monetary gifts are also recorded.

# TEXT

## FIRST SIDE

1. లక్ష్మీశ్వరస్య జగదుద్భవహేతు
2. భూత నాభిప్రభూత కమల ప్ర
3. భవప్యహేతుః పాయాదహేతు ర
4. విచింత్య మహాప్రభావో మాహే
5. శ్వరా నచలాధిపతిర్మ్మ హేశః ॥ అ
6. స్తిప్రశస్త నరపాల మణిప్రసూ
7. తిః సంరక్ష్యమాణ శరణార్ధి ధ
8. రాధరేంద్రః । రాజ్ఞాంనిజాభ్యుదిత
9. రాజసమృద్ధ లక్ష్మ్యా లోకేసుధా
10. ర్ణ్వవ సమః పరమార వంశః ॥ శ్రీ
11. హర్ష ముంజనృప సిందల భోజదేవము
12. ఖ్యేషు రాజ్య కమలా మను భూత వత్సు
13. తద్వంశజేషు బహుషు క్షితి పాలకేషు
14. జాతస్తతస్తదను గొండలభూమి పాలః ॥
15. ఉదేత్య తస్మాద్భూచంద్రా దుదయా
16. ద్రీంద్ర సంనిభా ద్రాజ్యంచ కార ధారాయా
17. ముదయాదిత్య భూపతిః ॥ చిత్రమౌ
18. ర్వ్వ ః పవిద్ధా వః శత్రుదుర్గ్గ త్రయ
19. క్షయే ఏకోప్యభూ త్త్రుతాపాగ్ని రుద
20. యాదిత్య సంభవః ॥ తేజః
21. సమూర్త్తి వ విరాజమానస్త స్యాతమ్మ
22. జాతః ప్రతిపంనః కర్ణ్ణ ॥ అనూనదానా
23. దిగుణప్రవృద్ధో రాజా జగద్దేవ ఇతి ప్ర

## SECOND SIDE

24. సిద్ధః ॥ దానాంబు శో (భితకరో)
25. ధృతభద్రచిహ్నః క్షో (ణీభరో-)
26. ద్వహనకేలి సమర్థ (మూర్త్తిః)
27. ప్రఖ్యాత వంశ విభవో (విభు-)

28. ధాభి వృద్ధిహేతుః సురద్వి (ప)
29. ఇవ ప్రతి పంన కర్ణ్ణా ః (॥ కల్యా)
30. ణ (మూర్తి రవనీధర –) ముఖ్యభూతః (పా)
31. దాశ్రి తాఖిళ (ధరోవిబు)
32. (ధాధివాసః –––) అ –
33. త్యుంసతః స్థిరతర స్థితిహేతు
34. రువ్యా హేమాచలేశ ఇవ కుం
35. తలధారిణీశః ॥ హేళో
36. త్ఖాత నిశాత ఖడ్గ దళితాన్
37. కృత్వా జగత్కంటకాన్ దృశ్యా
38. వక్షసి నిశ్చలం ప్రియత
39. మాం సామ్రాజ్య రాజ్య శ్రియం
40. భీతా యాత విసిత భూత
41. ల పతీన్ దత్వా భయం పాల
42. యన్దేవః కుంతలవల్లభో
43. విజయతే విక్రాంత చక్రే
44. శ్వరః ॥ సశ్రీ చాలుక్య
45. రామః సంకలన్నపశిరో
46. మండనాభ్యర్చి తాం
47. క్షోః స్నేహేనాతీయ
48. ధారాపురి విభు విభవం నివ్వి
49. శంతం వసంతం దత్వాద్ధ ం కుం
50. తలోర్వ్యా ః పితృజనచ
51. రితైః పుత్రవన్మానయం

## THIRD SIDE

52. (–––) శ్రయశ్రీ పృథ్వీవల్ల (భః)
53. (–––) రాజపరమేశ్వర పర (ః)
54. సత్యాశ్రయ కులతిలక చా (ళు –)
55. (క్య) శ్రీమత్రిభువన మల్లవల్లభ (– –)

56. కల్యాణపుర వివేశిత నిజవిజయ స్కంధా
57. వారే సుఖేన రాజ్యమును భవ
58. తి॥ వేగీశం ద్రవికాధీశం చక్రకూటే
59. శ మాహిరం బల్లాళం స జగద్దేవో జితవా
60. న్ దిగ్జయోద్యతః ॥ సైన్యే కర్ణా
61. టకానాం దిశిధిశి నిఖిళే కాందిశీ
62. కే స్వకీయే ప్యేకోబాహుబలేన ప్రబళ
63. మరిబలం షట్సహస్రం నిహత్య బల్లా
64. ళస్యాజిరంగే జయమపహృతదాన్
65. లీలయా (భీ) ళముచ్చె రారూఢః కా
66. ళ మేఘం నిజవిజయ గజం శ్రీ జగ
67. ద్దేవభూవః ॥ తతో నిరాజధాన్యాం కొ
68. ల్లిపాకాయాం సుఖసం కథా వినోదే
69. న స్థిత్వా రాజ్య లక్ష్మీమనుభవన్ వల్లభ
70. స్య దుర్గ స్థానే భువనగిరౌ దిక్యతీర్థస్య
71. సోమేశ్వర స్యోత్తరతీరే ధక్కణె నాయక
72. స్యపుత్రేణ నిజాన్వయ పవిత్రేణ బ్రమ్మ
73. దేవనాయకేన నిమ్మా పి తస్యత్రెపూడు
74. ష దేవాలయస్య సోమేశ్వరమతాపా

## FOURTH SIDE

75. (--- ష్టి)త దేవమతే
76. (---)స్య బ్రహ్మేశ్వర
77. (---)సుధా కర్మ నిమ్మా
78. (---)వాంగభోగ రంగభోగ
79. (---)నిజన స్వాధ్యాయాన్న
80. (---)ర్థ ం శ్రీమచ్చాలు
81. (క్యని) విక్రమవర్ష ఏక
82. (-) శత్తమే వ్యయ సంవత్సరే
83. (-) శాఖ శుద్ధ అక్షయ తృతీ

84. యాయా మాదిత్య వారే అ
85. క్షయ తృతీయా నిమిత్త ఆ
86. లేటి కంపణక మధ్యే గోష్ఠి
87. పాళనామ గ్రామ మనంగుళి
88. ప్రేక్షణీయం పరిహృతసర్వ్వ
89. కరబాధం దేవభోగీకృత్య
90. ధారాపూర్వ్వ కం జగద్దేవ
91. మహామణ్డలేశ్వరో దత్త
92. వాన్ ॥ ధర్మ్మో యం
93. స్వధర్మ్మ నిర్వ్వి శేష (మ) శేష్టైర్న్న ర
94. పతిభి ర్ద్దేశాధికారి భిశ్చపరి
95. పాలనీయః ॥ బహుభిర్వ్వ
96. సుధాదత్తా రాజభిః సగరాది
97. భిః ॥ యస్య యస్య యదాభూ
98. మి స్తస్య తస్య తదా పలం ॥ స్వద
99. త్తాం పరదత్తాం వాయో హరే
100. త వసుంధరాం షష్టిర్వ్వ ర్ష
101. సహస్రాణి విష్ఠాయాం జాయతే
102. క్రిమిః ॥ సామాన్యోయాం ధ
103. ర్మ్మ సేతు ర్నృ పాణాం కాలేకా
104. లే పాలనీయో భవద్భి స్స
105. ర్వ్వా వేతాన్భావినః పార్థి
106. వేంద్రాన్భూయో భూయో
107. యాచతే రామచంద్రః॥

# 4
# అనుబంధాలు

# భోనగిరి కథ

ఆదిరాజు వీరభద్రరావు

ఈ గిరిదుర్గమునకు భోనగిరి అను నామకరణమెట్లు చేయబడినదో తెలుపునట్టి గాధయొకటి కలదు. ఈ కథలో వాస్తవమున్నట్టును తెలియుచున్నది. అత్యంత పురాతన కాలములో ఈ ప్రాంతపు హిందూరాజొకడు భోనగిరి కీశాన్యమున నున్న రాయగిరి గుట్టల మీద కోటకట్టులకు ప్రారంభించెను. ఈ గుర్తులు ఇప్పుటెకిని ఆ గుట్టలపై కనబడును. కోట నిర్మాణము సాగుచుండగా ఆ గుట్టలలో మేకలను మేపుకొనుచున్న ఒక గొల్లవాడు ఆ హడావిడియంతయు గమనించెను. ఆ గొల్లవాని పేరు భోన (భోనయ్య) ఏమిటి హడావిడి అంత ఇచ్చట ఏమి కడుతున్నారు అని ప్రశ్నించెను, "మారాజు గారి యుజ్ఞ ప్రకారము ఇచ్చట కోట కడుతున్నాము" అని వారు ప్రత్యుత్తరమిచ్చిరి. గొల్లబోయడు పకపకనవ్వి "మీ రాజుగారికి కోటల నెచ్చట గట్టవలెనో ఏ మాత్రము తెలియనట్లున్నది." అని నిర్భయముగా పలికెను. అంతటితో నూరుకొనక "మీ రాజు గారికి జ్ఞానమే యున్నయెడల ఇట్టి పనికి మాలిన గుట్టలను పసందు చేసియుండడు. ఎదురుగా నున్న గుట్టలపై శత్రురాజు దండువిడిసి, మీ కోటపై దాడి సలిపినచో మీ కోటపై యెట్లుండునో యోచించినారా" ఇట్టు పలుకుచు భోనభోయడు తన విజ్ఞానమును ప్రకటించెను.

ఆ గొల్లవాని వాక్యము లాయుద్యోగులను చకితులను గావించెను. అంతవారు ఆ గొల్లవాని కథా విధానమును రాజుగారికి నివేదించిరి. రాజుగారు వెంటనే గొల్లవానిని పిలిపించుకొని "భోయడా మా ఆలోచనమును ఆక్షేపించినావు, బాగానేయున్నది. నీవు తెలిసిన వాడవుగా కనబడుచున్నావు. మరి కోట నెక్కడ కట్టుమందువో చెప్పుము. నీవు చెప్పిన ప్రకారము చేసి నిన్ను గౌరవిస్తాము" అని రాజు గారు అనునయముగా పలికిరి.

"రాజుగారు నాకు రెండు వరములు దయచేసి, నా సలహానుసరించి పని జరిపినచో, సాటిలేని గుట్టను చూపించగలను. దానిని శత్రువు సాధించుట దుష్కరము" అని గొల్లభోనడనెను. రాజు గారు వాని రెండు కోర్కెలను తీర్చెదనని వాగ్దానము చేసెను. గొల్లవాని రెండు కోరికలలో, ఒకటి పర్వతముపై కోట గట్టుటయేగాక గుట్ట దిగువను ఒక నగరము కూడ నిర్మించవలెను. వాని పేరు భోన, వాని భార్యపేరు గిరి, కాబట్టి ఆ ఇద్దరి పేర్లు ఉండునట్లుగా, కోటకును, నగరమునుకును "భోనగిరి" అని నామకరణము చేయవలెను. రెండవది, భోనగిరి నగరములో వాని పేర నొక గుడి కట్టించవలయును ఈ రెండు విషయములకు రాజు సమ్మతించెను.

భోనగిరి నామము పొందిన ఆ పర్వతము ఆ కాలములో తరుగుల్మలతారలతో నిండి యుండటచే గిరిస్వరూపము కనబడకుండెనట దానిపై ప్రాకిన ఒకానొక తీగ పర్వత శిరమునుండి పర్వత పాదము వరకు అంతటము దట్టముగ వ్యాపించి యుండెను. ఆ తీగ యొక్క తల్లివేరు ఎచ్చట నున్నదో భోన బోయనికి తెలిసియుండెను. ఆ గుట్టకు పడమరగా 4, 5 మయిళ్ళ దూరమున హనుమాపురములో తల్లి వేరుండెనట. కాబట్టి భోనడా చెట్టు వేరును కొట్టివేసెను, తత్ఫలితముగా గుట్ట నావరించియున్న తీగయంతయు రెండు రోజులలో ఎండిపోయెను. మూడవ రోజు ఉదయమున వాడా యెండిన తీగనంతను తగులబెట్టెను, అంత గుట్టమీది చెట్టు చేమలన్నియు భస్మముకాగా గుట్ట ఒక అండాకారమున బయటపడెను, అప్పుడు గొల్లవాడు రాజుగారిని పిలుచుకొని వచ్చి గుట్టను చూపెను. రాజుగారా పర్వతపు మేలి పరిస్థితి, ఔన్నత్యము, అందచందములు, జలసౌకర్యములు తిలికించి అత్యంత ముదితుజయ్యెను. వెంటనే దానిమీద స్థలావరణము గావించి, కోటకట్టించెను. నగరమను గూడా నిర్మాణము గావించెను. పూర్వోక్తవాగ్దానానుసారము గొల్లదంపతులగు భోనయ్య గిరెమ్మల పేరుతో "భోనగిరి" అని తామకరణము చేసెను. గ్రామమున కాగ్నేయమూలమున భోనయ్య పేర దేవాలయము కట్టించెను. ఈ విధముగా భోనగిరి జన్మకథ తెలియుచున్నది.

*– ప్రాచీనాంధ్ర నగరములు*

**1950**

# సర్వాయి పాపన్న

క్రీ.శ. 1687లో తెలంగాణను పాలించే గోల్కొండ రాజ్యాన్ని మొఘల్ సామ్రాట్ ఔరంగజేబు ఓడించి దక్కన్ సుబాగా చేసి ఒక గవర్నరు పాలనలో ఉంచాడు. సుబా అధికారులు ఇక్కడి స్థానికులు కాదు కాబట్టి వారు ప్రజా సంక్షేమం కోసం పని చేయకుండా పన్నుల వసూలు, వీలైనన్ని విధాల ప్రైవేటు సంపాదనల మీదే దృష్టి పెట్టేవారు. అలాంటి ముస్లిం సర్దారులకు తోడు ప్రత్యక్ష పరిపాలన లేకపోవడం వల్ల స్థానిక జమీందార్లు కూడా ప్రజలనే హింసించడం మొదలుపెట్టారు. ప్రజల్లో 14వ శతాబ్దం నుంచి తెలంగాణలో స్థిరపడుతూ వచ్చిన తురక వాళ్లు కూడా ఉన్నారు.

అంటే హిందూ ముస్లింలు అందరూ ఒక స్థానిక సంక్షేమ ప్రభుత్వ ఏర్పాటును కోరుకుంటున్న నేపథ్యంలో జనగామ జిల్లాలో గౌడ కులంలో నాచగోని సర్వాయి పాపన్న అనే వీరుడు పుట్టాడు. ఇతడు తెలంగాణలో స్థానిక స్వతంత్ర పరిపాలనను ప్రవేశపెట్టాలనే బృహత్ ఆశయం కలవాడు. అందుకు ఆయన ముందుగా తెలంగాణలో తిష్ట వేసిన మొఘల్ ప్రభుత్వాన్ని పారదోలవలసి ఉంటుంది. ఇందుకు ఆయనకు సైన్యం కావాలి, ఆయుధాలు కావాలి, ఫిరంగులు కావాలి. వీటన్నింటిని సంపాదించడానికి ధనం కావాలి. శారదకాండ్రు, వీరముష్టివారు, పిచ్చుకుంట్లవారు అనే జానపదులు పాడే వీరగాథ ప్రకారం పాపన్న తన తల్లి (లేదా వితంతు సోదరి) సర్వమ్మ చూపిన చోట తవ్వి ఏడు కొప్పెరల ధనం వెలికి తీసి, దానితో బంధు మిత్రులను, యువకులను కలుపుకొని సైన్యం నిర్మించాడు. పాపన్న సైన్యంలో ముఖ్యమైన వ్యక్తి మీరాసాహెబు. ఇతర ముఖ్య వ్యక్తుల్లో పేర్కొనదగిన వారు హసన్, హుసేన్, ఇమామ్, దూదేకుల పీరు, కుమ్మరి గోవిందన్న, చాకలి సర్వన్న, మంగలి మాసన్న. జానపద గాథ ప్రకారం పాపన్న మొత్తం 12 వేల మంది సైనికులను తయారు చేశాడు. అయితే ఖాఫీఖాన్ అనే 17వ శతాబ్దాంతపు ముస్లిం చరిత్రకారుడు మాత్రం మొఘల్ పాలనను ఎదిరించిన పాపన్నను దారి దోపిడీదారుగా చిత్రించాడు.

సైన్యాన్ని నియమించుకోవడానికి అవసరమయ్యే ధనాన్ని సంపాదించడానికి పాపన్న ధనికులు, వ్యాపారులు, జమీందారులు, సర్దార్లను కొల్లగొట్టాడు – వారి

దగ్గరే అధిక మొత్తంలో ధనముంటుంది కాబట్టి. వారందరూ కలిసి ప్రభుత్వ సహాయంతో పాపన్నను బంధించే పథకాన్ని రూపొందించారు. ఇది తెలిసి వారి ప్రాంతాలకు దూరంగా కరీంనగర్ జిల్లాలో ఉండే ఎలగందల పరిగణా జమీందారు వెంకట్రావు కొలువులో పనికి కుదిరాడు. ఆ కాలంలో జగిత్యాల జిల్లాలోని పొలవాస, మానాల జమీందార్ల మధ్య జగడాలు జరుగుతున్నాయి. పాపన్న తన జమీందారు పక్షాన ఆ జగడాల్లో పాల్గొని విజయం సాధించాడు. ఆ నేపథ్యంలో పాపన్నకు తన వంటి వ్యక్తులైన కొండల రాయుడు, హనుమంతు అనేవారితో పరిచయమైంది. వీరు గ్రామాలు గ్రామాలనే కొల్లగొట్టేవారు. బాధిత ప్రజలు జమీందారు వెంకట్రావుకు చెప్పగా ఆయన పాపన్నను జైలులో పెట్టాడు. కాని అతని భార్య తన కొడుకు ఆరోగ్యం బాగైతే ఖైదీలను విడుదల చేస్తామని మొక్కుకున్న కోరిక నెరవేరిన మేరకు వెంకట్రావు పాపన్నను విడిచిపెట్టాడు.

చాకలి సర్వన్న అనే సహచరునితో కలిసి పాపన్న జనగామ ప్రాంతంలోని షాహ్‌పురానికి వచ్చి, అక్కడొక మట్టి కోట కట్టి సైనికులను నియమించడం ప్రారంభించాడు. ఇంకా ధనం కావలసి వచ్చి మళ్లీ వ్యాపారులను, గ్రామాలను కొల్లగొట్టడం ప్రారంభించాడు. విషయం మొఘలు చక్రవర్తి ఔరంగజేబుకు ప్రజలు, ప్రభుత్వాధికారుల ద్వారా తెలిసింది. వెంటనే అతడు పాపన్నను శిక్షించుమని కొలనుపాకలో సర్దార్‌గా పని చేస్తున్న రుస్తుం దిల్‌ఖాన్‌ను ఆదేశించాడు. రుస్తుం తన అనుచరుడు ఖాసింఖాన్ నాయకత్వంలో పంపిన సైన్యం షాహ్‌పురం కోటను ముట్టడించింది. దాంతో పాపన్న ఒక భారతదేశ స్థాయి చక్రవర్తి ఔరంగజేబు పంపిన సైన్యంతో పోరాడవలసి వచ్చింది. ఆ సైన్యాన్ని ఎదిరించి ఓడించినట్లైతే తను రాజకీయంగా ఎదగవచ్చు అనే ఆశయంతో పాపన్న, అతని సైన్యం వీరావేశంతో



ఖాసింఖాన్ సైన్యాన్ని ఎదుర్కొని ఓడించారు. పాపన్న ఖాసింఖాన్‌ను చంపాడు.

రుస్తుం దిల్‌ఖాన్‌కు ఇది ఊహించని పరిణామం. పాపన్న శక్తి సామర్థ్యాలను తను తక్కువగా అంచనా వేశానని తెలుసుకొని రుస్తుం వెంటనే వేల కొలది సైనికులను వెంటేసుకుని వెళ్ళి షాహ్‌పురం కోటను ముట్టడించాడు. పాపన్న దగ్గర వేల మంది సైనికులు లేరు. కాబట్టి రుస్తుం దిల్‌ఖాన్‌ను ఎదుర్కోవడం సాధ్యం కాదని రహస్య ద్వారం నుండి తప్పించుకుని పారిపోయాడు. రుస్తుం పాపన్న లేని షాహ్‌పురం కోటను ధ్వంసం చేసి కొలనుపాకకు తిరిగిపోయాడు.

రుస్తుం దిల్‌ఖాన్ కొలనుపాకకు వెళ్ళిపోగానే పాపన్న సైనిక బలగాలను అధిక సంఖ్యలో నియమించుకొని, వచ్చి షాహ్‌పురం కోటను ముట్టడించి, కాపలా ఉన్న తురక సైనికులను ఓడించి కోటను వశపర్చుకున్నాడు. వెంటనే మట్టి కోట స్థానంలో రాతి కోటను బలిష్టంగా నిర్మించాడు. ఆధునిక ఆయుధాలు... అంటే తుపాకులు, మందు గుండు సామాగ్రి సమకూర్చుకున్నాడు.

పాపన్న బలపడుతున్న సంగతి తెలుసుకుని రుస్తుం దిల్‌ఖాన్ షాహ్‌పురం కోటపై మళ్ళీ దండయాత్ర చేశాడు. కాని ఈసారి పాపన్న, అతని సైనికులు రుస్తుం దిల్‌ఖాన్ సైన్యంతో పోటాపోటీగా పోరాడారు. షాహ్‌పురం రాతి కోటను ఛేదించడం రుస్తుం సైన్యానికి సాధ్యం కాలేదు. మూడు నెలల తరువాత కూడా కోట వశం కాకపోవడంతో సైన్యం అలసిపోయి ఉన్న తరుణంలో రుస్తుంకు పాపన్న కానుకల ఆశ చూపి యుద్ధాన్ని విరమించుకోమని కోరాడు. రుస్తుం కానుకలు తీసుకుని కొలనుపాకకు తిరిగి వెళ్ళిపోయాడు.

ఈ యుద్ధం సమయంలో పుర్దిల్ ఖాన్ అనే జమేదారు కత్తి వేటుకు పాపన్న ప్రధాన అనుచరుడు చాకలి సర్వాయ బలయ్యాడు. అప్పట్నుంచి అతని పేరునే



(సర్వాయ) పాపన్న తన పేరు ముందు పెట్టుకున్నాడంటారు కొందరు. సర్వాయ పాపన్నలే షాహ్‌పురం కోటను నిర్మించారు కాబట్టి స్థానికులు వారిరువురి పేర్లను కలిపి (సర్వాయ్ పాపన్న) పలుకడం ప్రారంభించారేమో! అయితే పాపన్న తల్లి పేరు కూడా సర్వమ్మ కాబట్టి పాపన్న పేరుకు ముందు ఆమె పేరును చేర్చి పిలువడం వల్ల కూడా పాపన్నకు సర్వాయ పాపన్న అనే పేరు వచ్చే అవకాశముంది.

క్రీ.శ. 1707లో మొఘల్ సామ్రాట్ ఔరంగజేబు చనిపోయాడు. సింహాసనం కోసం ఢిల్లీలో అతని వారసుల మధ్య పోరు మొదలైంది. ఆ కాలంలో దక్కన్ సుబేదారు ఐన ఔరంగజేబు కొడుకు కాంబక్ష్ కూడా ఢిల్లీలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలను జాగ్రత్తగా గమనిస్తూ దక్కను వ్యవహారాలను అలక్ష్యం చేస్తున్న తరుణంలో అదను చూసి పాపన్న నల్గొండ జిల్లాలోని వలిగొండ మండలంలో ఉన్న వేములకొండ మీద కోట కట్టాడు. అలాగే జనగామ జిల్లాలోని తాటికొండలో మరో కోట కట్టాడు. మరింత సైనిక బలాన్ని పెంచుకున్నాడు.

ఆత్మ విశ్వాసం పెంచుకున్న తరువాత క్రీ.శ. 1708 ఏప్రిల్ 1 నాడు వరంగల్ ప్రజలు మొహర్రం పండుగ జరుపుకుంటున్న సమయంలో పాపన్న రెండు – మూడు వందల పదాతి దళంతో, నాలుగైదు వందల అశ్విక దళంతో వరంగల్‌ను ముట్టడించాడు. వరంగల్ కోట, పట్టణాన్ని చేరే దారులన్నింటినీ మూయించి ఆశ్విక దళంతో పట్టణం మీద పడి లక్షల రూపాయల విలువైన ధన సంపత్తిని కొల్లగొట్టాడు. కోటను స్వాధీనం చేసుకుని వరంగల్ తివాచీల సంతను కొల్లగొట్టాడు. కోటలో నివసించే 12 వేల స్త్రీలు, పురుషులు, పిల్లలను బందీలుగా పట్టుకున్నాడు. ఎదురుపడిన వందల మంది ముస్లిం సైనికులను, సర్దారులను చంపాడు. మరెందరినో బంధించాడు. ఖాజీ (న్యాయమూర్తి) మహమ్మదు భార్యను తన వద్ద ఉంచుకుని, అతని బిడ్డను వేశ్యలకు అప్పగించాడట.

ఓరుగల్లు కోట, చుట్టు పక్కల గ్రామాలను కొల్లగొట్టి, విశేషమైన ధనాన్ని సంపాదించుకొన్న పాపన్న రెట్టించిన ఉత్సాహంతో సైన్యంతో వెళ్ళి భువనగిరి కోటపై దండెత్తి, దుర్గ పాలకున్ని ఓడించి కోటను స్వాధీన పర్చుకున్నాడు. భువనగిరి దండయాత్రలో కూడా పాపన్నకు చాలా ధనం లభించింది. ఈ దండయాత్రల ద్వారా లభించిన ధనంతో పాపన్న తాటికొండ కోటను బలోపేతం చేశాడు.

తెలంగాణ గుండెకాయ వంటి ప్రాంతంలో ఉన్న ఓరుగల్లు, భువనగిరి వంటి శత్రు దుర్భేద్య కోటలను పాపన్న అవలీలగా స్వాధీనం చేసుకొని సంపదను కొల్లగొట్టడం, ముస్లిం సైనికులను, సర్దారులను చంపడం, ఒక ఖాజీ భార్యను తన వద్ద పెట్టుకోవడం అనేక మంది ముస్లిం సర్దారులకు నచ్చలేదు. పాపన్న కూడా సర్దారు అని పిలువబడే స్థాయికి ఎదగడం వారికి కంటగింపయింది. అలాంటి

వారిలో షాహె ఇనాయత్ అనే ఒక ముస్లిం యోగి ఢిల్లీకి వెళ్ళి ఔరంగజేబు తర్వాత మొఘల్ చక్రవర్తి ఐన బహదూర్‌షాకు పాపన్న చర్యల గురించి చెప్పి, త్వరగా చర్యలు తీసుకోవాలంటూ నలుపై రోజులు నిరాహార దీక్ష చేసి చనిపోయాడు.

దాంతో బహదూర్‌షా హైదరాబాద్ సుబేదార్ యూసఫ్‌ఖాన్ రుజ్ బహానికి పాపన్నను చంపుమని ఆదేశాలిచ్చాడు. యూసఫ్‌ఖాన్ పంపిన అతని అత్యంత ప్రధాన సేనాని దిలావర్ ఖాన్ సైనిక బలగాలతో వెళ్ళి పాపన్న కోట షాహ్‌పురం కోటను ముట్టడించాడు. పాపన్న సైనిక బలగాలను ఓడించి కోటను వశపర్చుకున్నాడు. పాపన్న వరంగల్ నుండి బందీలుగా తెచ్చిన ముస్లిం సైనికులు పాపన్నపై తిరుగుబాటు చేసి దిలావర్ ఖాన్ వైపు తిరిగారు. దాంతో ఓటమి తప్పదని అర్థమైన పాపన్న రహస్య మార్గం గుండా తప్పించుకొని తాటికొండ కోటకు చేరాడు.

తాటికొండలో మరింత సైన్యాన్ని సమకూర్చుకున్నాడు. ఈలోగా దిలావర్ ఖాన్ సైనిక బలగాలతో షాహ్‌పురం నుంచి వచ్చి తాటికొండ కోటను ముట్టడించాడు. అయితే పాపన్న అప్పటికే కోటను శత్రు దుర్భేద్యంగా నిర్మించడంతో, అతని సైన్యాలు కూడా ముస్లిం సైన్యాలతో వీరోచితంగా పోరాడడంతో తొమ్మిది నెలల యుద్ధం తరువాత కూడా కోట వశం కాకపోవడంతో దిలావర్ ఖాన్ కోటలోకి ఆహారం – వస్తువులు చేరకుండా చేసి, అదనపు బలగాలతో ముట్టడిని ఉధృతం చేశాడు.

ఇక తాటికొండలో కూడా పరాజయం తప్పదని భావించి పాపన్న కొద్దిమంది అనుచరులతో కలిసి కోట నుంచి తప్పించుకొని కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్ సమీపంలో ఉన్న సర్వాయిపేటకు వెళ్ళి, అక్కడ ఒక కోట కట్టి బలపడుతున్న సమయంలో ఒక పేరు తెలియని నమ్మకద్రోహి గూఢచర్యం ద్వారా ముస్లిం సైన్యాలకు చిక్కాడు. యూసఫ్‌ఖాన్ రుజ్ బహానీ పాపన్న తలను నరికి హైదరాబాద్ కోటకు వేలాడదీయించాడు. మొండెంనేమో ఢిల్లీలోని మొఘల్ చక్రవర్తి బహదూర్ షాకు కానుకగా పంపాడు. జానపద ఆధారాలేమో పాపన్న గోల్కొండ కోటను ఏడు ఘడియలు ఏలాక చనిపోయాడని తెలుపుతాయి.

ఏమైనా ఒక సామాన్య వ్యక్తి తన జీవిత కాలంలోనే ఓరుగల్లు, భువనగిరి వంటి మహత్తరమైన కోటలను స్వాధీనం చేసుకొని, ఢిల్లీ రాజుకు బుగులు పుట్టించగలిగాడంటే అతనికి ఆ శక్తినిచ్చింది తన ప్రాంతంలో స్థానిక సంక్షేమ ప్రభుత్వాన్ని ప్రతిష్టించాలన్న కాంక్షే. కోటలను కొల్లగొట్టి ప్రజల నుంచి చౌత్, సర్దేశ్‌ముఖి వంటి పన్నులు వసూలు చేసిన శివాజీని ఒక జాతీయ స్థాయి ఆదర్శ పురుషుడుగా కీర్తిస్తున్న నేపథ్యంలో అదే విధంగా తెలంగాణలో స్థానిక ప్రభుత్వాన్ని స్థాపించాలనే ఆశయంతో ఆశయ సాధనకై కోటలను, ధనికులను కొల్లగొట్టిన పాపన్నను కూడా తెలంగాణ శివాజీగా, దేశభక్తుడుగా కీర్తించాలి.

# భువనగిరి ఆంధ్ర మహాసభ

**రావి నారాయణరెడ్డి**

పదకొండవ ఆంధ్ర మహాసభ 1944లో భువనగిరిలో జరిగింది. పదవ ఆంధ్ర మహాసభలో మా నిర్మాణ బలహీనత స్పష్టంగా కనిపించింది. అందుకని ఆ మహాసభ తర్వాత ఆ లోపాన్ని తొలగించటం కోసం పట్టుదలతో దీక్షతో పనిచేయడం మొదలుపెట్టాం. వేలాది సభ్యులను చేర్పించాం. వందలాది కమిటీలను ఏర్పరచాం. ఆంధ్ర మహాసభను బలీయమైన ప్రజోద్యమంగా రూపొందించడానికి కృషి చేశాం. ఆ రోజుల్లో యుద్ధ పరిస్థితి నుంచి పుట్టిన అనేక సమస్యలను పరిష్కరించడంలో కమ్యూనిస్టు పార్టీ అహర్నిశలు పని చేసింది. ఆంధ్ర మహాసభ నిర్మాణంలోనూ ఇతర కార్యక్రమాల నిర్వహణలోను తమ పూర్తికాలాన్ని వినియోగించే కార్యకర్తలు వందల సంఖ్యలో ముందుకు వచ్చారు. దీన్ని చూసిన ఆంధ్ర మహాసభ మితవాద నాయకులకు కంపరం పుట్టింది. ఆంధ్ర మహాసభలో అప్పటివారికి టెక్నికల్‌గా మెజారిటీ ఉంది. దాని సాయంతో వారు కమ్యూనిస్టులను మహాసభ నుంచి బహిష్కరించాలనుకున్నారు. కాని అది వారికి సాధ్యం కాని పని అయింది. కమ్యూనిస్టు పార్టీ తాను నిర్మించిన ఉద్యమ బలం ఆధారంగా ఆంధ్ర మహాసభలోని మితవాద నాయకత్వాన్ని ఓడించడానికి కృతనిశ్చమయింది. ఇది చూసిన మితవాద నాయకులకు కమ్యూనిస్టుల విజయం తథ్యమని తెలిసిపోయింది. దానితో వారిలో అయోమయం వ్యాపించింది. ఎన్నికలు జరిగితే తమ దారుణ ఓటమి ఖాయమనీ గుర్తించారు. ఎన్నిలను వాయిదా వేయడానికి ప్రయత్నించారు. అది వారికి వశం కాలేదు. అలాంటి పరిస్థితుల్లో గత్యంతరం లేక వారు ఆంధ్ర మహాసభ నుండి నిష్క్రమించాలని నిశ్చయించుకున్నారు.

ఈ పరిస్థితుల్లో నేను మహాసభ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాను. మితవాదుల గుండెలలో గుబులు పుట్టించిన ఈ మహాసభ గత మహాసభల నుంచి గుణాత్మకంగానే కాక ప్రజా సమీకరణలలో కూడా విశిష్టతను సంపాదించుకుంది.

భువనగిరి మహాసభకు పది పన్నెండు వేలమంది ప్రజలు హాజరయ్యారు. అదివరకెన్నడూ లేనంత చక్కగా, నిర్మాణయుతంగా ప్రతినిధుల భోజన వసతులకు ఏర్పాట్లు జరిగాయి.

ఈ మహాసభ నిబంధనావళిలో మరికొన్ని మార్పులు చేసింది. ఆంధ్ర మహాసభ సంతరించుకున్న ప్రజా స్వభావానికి అనువుగా సభ్యత్వ రుసుమును నాలుగు అణాల నుంచి ఒక అణాకు తగ్గించాం. ఆనాటి నా అధ్యక్షోపన్యాసంలోని కొన్ని ముఖ్య భాగాలను వేరేచోట ప్రస్తావిస్తున్నాను.

ప్రభుత్వానికి విన్నపాలు, మహజర్లతో మొదలైన ఆంధ్ర మహాసభ క్రమంగా ఉత్సాహవంతులైన యువకుల కృషితో పోరాట పటిమగల ప్రజా ఉద్యమంగా రూపొందింది. ఇది ఈ మహాసభలో ప్రస్ఫుటంగా వ్యక్తమయింది. అదిలో అలిగి ఆంధ్ర మహాసభనుండి నిష్క్రమించిన మితవాద నాయకులు ఆ తర్వాత తాము చేసిన పని పొరపాటు అని గ్రహించారు. తమ ఉనికికే భంగం కలుగుతున్నదని తెలుసుకున్నారు. అందుకని చెదిరిన బలాలను కూడదీసుకొని పోటీ సంఘాన్ని స్థాపించుకున్నారు. తమదే అసలు సంఘమనీ, భువనగిరి మహాసభ పోటీ సంఘమని చిత్ర విచిత్రమైన వాదనలు లేవదీశారు. ఆ వాదనలతో కొంతమందినైనా తమవైపు ఆకర్షించగలమని ఆశించారు. భువనగిరి ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టులది కాబట్టి కమ్యూనిస్టేతరులు తమ వద్దకు రాగలరనుకున్నారు. కాని వారి ఆశలు ఫలించలేదు. కాళోజీ నారాయణరావు, పోల్కంపల్లి వెంకట రామారావు మున్నగువారు భువనగిరి మహాసభలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కొసకు రాజబహదూర్ వెంకట రామారెడ్డి గారు కూడా మితవాదుల ఒత్తిడులను తిరస్కరించి రెండు రోజులపాటు భువనగిరి మహాసభలో పాల్గొన్నారు.

ఈ మహాసభకు చంద్ర రాజేశ్వరరావుగారు వచ్చారు. మహాసభ ఏర్పాట్లలోను, చర్చల నిర్వహణలోను, సభ జయప్రదం అవడానికి వారు ఎంతగానో తోడ్పడ్డారు.

యువకులలో ఇంతటి ఉత్సాహాన్ని, పట్టుదలను, మితవాదులలో నిరాశా నిస్పృహలను కలిగించిన భువనగిరి మహాసభ తెలంగాణా చరిత్రను నూత్న పంథాలకు మళ్ళించింది. ఇది మొత్తం నిజాం రాష్ట్ర ప్రజల పోరాటం మీదనే గాఢమైన ప్రభావం చేసింది.

***– వీర తెలంగాణా : నా అనుభవాలు – జ్ఞాపకాలు***

**1972**

# అద్భుత పర్యాటకంగా భువనగిరి ఖిల్లా

- ఏకశిలా దుర్గంపైకి రోప్‌వే ఏర్పాటుకు కార్యాచరణ
- వారసత్వ కట్టడం పూర్వ వైభవానికి 50 కోట్లు
- అధికారులతో మంత్రి అజ్మీరా చందూలాల్ సమీక్ష


మంగళ వారం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి అజ్మీరా చందూలాల్. చిత్రంలో ఎంపీ బూర నర్సయ్యగౌడ్, ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి, ఇతర అధికారులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

ప్రపంచంలోనే ఎత్తయిన ఏకశిలగా వాసికెక్కిన భువనగిరి ఖిల్లాను అద్భుతమైన చారిత్రక పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్రప్రభుత్వం సిద్ధమైంది. వారసత్వ సంపదగా నిలిచిన భువనగిరి దుర్గాన్ని పర్యాటకులు, సందర్శకులు తిలకించే విధంగా రోప్‌వే ఏర్పాటుకు అధికారులు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. భువనగిరి ఖిల్లాకు ఏర్పాటు చేసే రోప్‌వే తెలంగాణలోనే మొట్టమొదటిది కానున్నది. బృహత్‌శిలాయుగం నుంచి కాకతీయ ప్రభువుల వరకు, అక్కడి నుంచి నిన్నమొన్నటి కుతుబ్‌షాహీలు, అసిఫ్‌జాహీల వరకు ఓ వెలుగువెలిగిన భువనగిరి కోటకు పూర్వవైభవం తెచ్చేందుకు ప్రభుత్వం కార్యాచరణను రూపొందించింది. రూ. 50 కోట్ల వ్యయంతో ఈ కోటను తీర్చిదిద్దడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. 40 ఎకరాల విస్తీర్ణంలో పటిష్ఠమైన గోడలు, ఏకశిల పర్వతంపైన, దృఢమైన బురుజులతో ఉన్న భువనగిరి కోటను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో సుందరీకరించనున్నారు. భువనగిరి దుర్గాన్ని అభివృద్ధిపరిచే అంశంపై మంగళవారం ఉన్నతాధికారులతో రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి అజ్మీరా చందూలాల్ సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి, పార్లమెంటు సభ్యుడు బూర నర్సయ్యగౌడ్, భాషా సాంస్కృతికశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ క్రిస్టియానా జడ్ చొంగ్తు, పురావస్తుశాఖ డైరక్టర్ విశాలాక్షి, భువనగిరి కోట పరిరక్షణ సభ్యులు వెంకటరెడ్డి, బాలాజీ తదితరులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. అనంతరం అజ్మీరా చందూలాల్ మాట్లాడుతూ.. సముద్రం మట్టం నుంచి 1410 అడుగుల ఎత్తులో ఉన్న భువనగిరి కోటను తెలంగాణలో చారిత్రక వారసత్వ సంపదకు చిరునామాగా మలిచే బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని అన్నారు. మూడువేల ఏండ్ల క్రితం నాటి చారిత్రక ఆనవాళ్లు ఈ దుర్గంపైన ఉన్నాయని చరిత్ర పరిశోధకులు ద్యావనపల్లి సత్యనారాయణ చెప్పారని మంత్రి అన్నారు. ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి మాట్లాడుతూ.. 5వ శతాబ్దంలో తెలంగాణ ప్రాంతాన్ని పరిపాలించిన విష్ణుకుండినుల కాలం నుంచి చోళులు, చాళుక్యులు, పద్మనాయకులు, మహ్మదీయ పాలకుల చారిత్రక ఆధారాలు ఇక్కడ ఉన్నాయని అన్నారు. ఏకశిల అగ్రభాగంపైన ఉన్న రాజప్రసాదం, నాటి రాజుల కళానైపుణ్యం, శిల్పచాతుర్యం తప్పకుండా నేటితరాన్ని కూడా ఆకర్షిస్తాయనే అభిప్రాయాన్ని భాషా సాంస్కృతికశాఖ సెక్రటరీ బీ వెంకటేశం వ్యక్తం చేశారు.



**విద్యుత్‌మంత్రి జీ జగదీశ్‌రెడ్డితో చర్చలు**

భువనగిరి దుర్గాన్ని అభివృద్ధి పరిచేందుకు రూపొందించనున్న ప్రణాళికలపైన అధికారులు మంత్రి జగదీశ్‌రెడ్డితో చర్చించారు. హైదరాబాద్-వరంగల్ రహదారికి సమీపంలో ఉన్న భువనగిరికి ఈ రెండు జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాలను కలుపుతూ సర్క్యూట్లు ఏర్పాటుకు అవకాశాలున్నాయని అధికారులకు విద్యుత్‌మంత్రి సూచించారు.

నమస్తే తెలంగాణ Wed, 06 July 2016
epaper.namasthetelangaana.com/c/11505589

# BHONGIR'S BATHOLITH MARVEL

## GEOLOGICAL FORMATION, SAID TO BE WORLD' S BIGGEST, NEAR THE CITY IS NOT FOUND ON INTERNET

**V. NILESH I DC**
HYDERABAD, MAY 31

Bhongir outside Hyderabad has one of the largest exposed portions of a batholith in the world, which has rich archaeological significance.

Batholiths are large geological formations of rocks created from cooling of magma.

Dr J. Rantakar of Osmania University's geology department said the hill on which the Bhongir fort is located is an exposed part of a batholith designated as Eastern Dharwar Craton. It's 2.5 to 2.7 billion years old.

Such hills are exposed after billions of years of erosion.

He said the craton extends thousands of square kilometers beneath the earth's crust, covering districts in Karnataka, Tamil Nadu, Telangana, and Maharashtra and shares boundary with the Eastern Ghats in Andhra Pradesh.

A search on the Internet will yield many results for the term 'batholith', including some exposed portions of batholith with high touristic value like Uluru in Australia, a Unesco World Heritage Site.

The Uluru formation is sometimes listed as the largest in the world. However, the batholith at Bhongir is 388 feet taller, at 1,410 feet with a circumference of 9.63 km. It rarely finds mention.

Mr D. Satyanarayana, a historian from the city who recently released a coffee table book on Bhongir, said, "Apart from being one of the largest exposed batholith portions in the world, the hill has a rich history. It was occupied by humans as long back as 3,000 years ago, during the Mesolithic Age. A temple built by them still exists there. A petroglyph at the temple which represents the universe, also known as Bhuvana, is the real reason why the place is known as Bhuvanagiri and not because of the Tribhuvanamalla king as many believe. The fort was built around 5th Century AD."

### ASCENDING FROM TWO DIRECTIONS

**THE HILLTOP FORT CAN BE REACHED BY TWO WAYS. THE ONE WHICH STARTS NEAR THE GATE TAKES TIME BUT OFFERS ATTRACTIONS LIKE THE PEENUGALA DARWAZA ON THE WAY.**

- **CARRY WATER** and snacks. Nothing is available easily in the batholith/fort. The town has small restaurants. There is also a highway motel.

The trek up the hill could be slightly difficult; wear sports shoes; carry a first aid kit, too.

- **LIGHT CLOTHING** is advised carry sun cream.


### START EARLY TO REACH BHONGIR FORT.

The fort is open from 10 am to 5 pm all year round. A guide at the fort will help with early entry.


- **THE TICKET** is ₹5 per person; an additional ₹10 is charged for still cameras and ₹25 for video cameras.
- **TRAINS REACH** Bhongir in about 50 minutes, the fort is 2 km from the station. Autorickshaws are available. Most RTC buses drop passengers near the fort.
- **THOSE WILLING** to drive down about 50 km can take the Warangal highway via Ghatkesar, Edulabad, Bibinagar and Pagidapalli.

### NEARBY ATTRACTIONS

- **YADADRI TEMPLE** is around 12 km from Bhongir.
- **SURENDRAPURI, WHICH** has the Kunda Satyanarayana Kala Dhamam, a collection of replicas from many places of interest, with entrance fee of ₹300.
- **RAYAGIRI FORT,** which was occupied from 2500 BCE to 1500 AD has megalithic burial sites.
- **KOCHCHE GUTTALU** with the Veerabhadra group of temples dating back to 1000 AD
- **THENEMI CHERUVU,** named after Jain Tirthankara Neminathudu, who was worshipped there.
- **AMMAKUNTA TANK** beside Bhongir fort, built by Jain worshippers.
- **YENEGUTTALU,** 4 km from Bhongir station, has a cave with rock art.




Bhongir Fort on top of the hill was built


Oxford
Grammar School
Street No. 13, Himayatnagar,
Hyderabad - 500 029.
Tel: 040-27636214 Mob:9959020512
Email : ogshydjuniors@gmail.com;
www. oxfordgrammarschool.com
ogs
JUNIORS
grow naturally

**1925 నాటి భువనగిరి ఫోటోలు**










ఆధారం : నిజాం రాష్ట్ర పురావస్తు శాఖ వార్షిక నివేదిక, *1925-26.*



- 3 వేల సంవత్సరాల చారిత్రక సౌందర్యానికి నిలయమై
- 7 రాజవంశాలకు సైనిక కేంద్రమై
- 10 శాసనాలకు ఆనవాలై
- 10 ఆలయాలకు ఆలవాలమై
- 5 ముస్లిం కట్టడాలకు మూలవాసమై
- 6 తోపులకు ఆదివాసమై
- 7 గుండాలకు గుండెకాయై
- 3 కుంటలకు కేంద్రమై
- ప్రపంచంలోనే పెద్ద స్నానబండై
- సహజ శిలా సౌందర్యానికి నెలవై
- సాహస క్రీడలకు పట్టుకొమ్మై
- సమగ్ర పర్యాటకానికి చిరునామా కానున్న
- భువనగిరిపై సాధికారిక ప్రామాణిక పుస్తకం


TELANGANA RESOURCE CENTRE

**DECCAN ACADEMY**
"CHANDRAM" 490, Street No. 11,
Himayatnagar, Hyderabad-500029. Telangana, India.
email: trchyd@gmail.com